పేజీలు :12
వెల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 98 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 09-7-2026 పేజీలు 12 వేల 5/-

పెట్టుబడుల సదస్సుకు తరలిరండి!

కెనడా కంపెనీలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం.. కెనడా హై కమిషనర్ క్రిస్ కూటర్‌తో భేటీ

ఫ్యూచర్‌సిటీల్లో కెనడా భాగస్వామ్యానికి అవకాశాలపై చర్చ

ఆయిల్‌పామ్ కాంప్లెక్స్ ప్రారంభం నేపథ్యంలో గోద్రేజ్ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, జూలై 8 మీడియా టుడే
ఈ ఏడాది డిసెంబరులో నిర్వహించనున్న 2వ తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాలని కెనడాకు చెందిన కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడులకు, వ్యాపార భాగస్వామ్యాలకు తెలంగాణ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. భారత్‌లో కెనడా హై కమిషనర్ క్రిస్ కూటర్ బుధవారం సీఎంను కలిశారు. ఈ సందర్భంగా కెనడా–తెలంగాణ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయటంపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్‌సిటీ వంటి ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై మాట్లాడుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐటీ, లైఫ్ సైన్సెస్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణ సాధించిన పురోగతిని క్రిస్ కూటర్‌కు వివరించారు. ఫార్చ్యూన్–500 కంపెనీల గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. మూసీ నది పునరుద్ధరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, నదీ తీరాన్ని అభివృద్ధి చేసి కొత్త ఆర్థిక వ్యవస్థను నిర్మించాలన్న లక్ష్యంతో పని చేస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నా మన్నారు. పలు విదేశీ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంప్‌సలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, కెనడాకు చెందిన వర్సిటీలు కూడా ఈ అవకాశాన్ని పరిశీలించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో సౌర విద్యుత్ విస్తరణ, హరిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కెనడా సహకారం అందించాలని కోరారు. క్రిస్ కూటర్ స్పందిస్తూ.. ఉద్యోగాల కల్పన, పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అనుసరిస్తున్న విధానం ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కెనడా అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌ను కెనడా పర్యటనకు ఆహ్వానించారు. త్వరలో కెనడా వాణిజ్య ప్రతినిధుల బృందం తెలంగాణకు వచ్చి ఇంధనరంగం, పట్టణాభివృద్ధి, రక్షణ,

ఏరోస్పేస్ తదితర రంగాల్లో పెట్టుబడులు, భాగస్వామ్య అవకాశాలపై చర్చిస్తుందని తెలిపారు. ఇటీవల కెనడాకు చెందిన ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబ డులు పెట్టడాన్ని ప్రస్తావిస్తూ క్రిస్ కూటర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

ఖమ్మంలో 300 కోట్ల ప్రాజెక్టు..

సీఎం రేవంత్‌రెడ్డిని గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి, గోద్రేజ్ ఆగ్రోవెట్ ఆయిల్‌పామ్ బిజినెస్ సీఈవో సౌగతో నియోగి బుధవారం కలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రేజ్ కంపెనీ రూ.300కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న సమీకృత ఆయిల్‌పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో దాని గురించి చర్చించారు. ఈ కాంప్లెక్స్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుందని కంపెనీ ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ప్రాసెసింగ్ మిల్ కోసం రహదారిని విస్తరించాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు. మరోవైపు, గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్–2026లో పాల్గొనడానికి హైదరాబాద్‌కు వచ్చిన మలేషియా పార్లమెంటు సభ్యుడు శరవణన్, పలు విదేశీ కంపెనీల ప్రతినిధులు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

వైఎస్ఆర్‌కు సీఎం రేవంత్ నివాళి

ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. సీఎం రేవంత్ నివాసంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. గాంధీభవన్‌లో వైఎస్ఆర్ చిత్రపటానికి మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి, మాజీ ఎంపీ కేవీపీ రామచందర్‌రావు, ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్, ఏఐసీసీ కార్యదర్శి కుసుమ్‌కుమార్, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్‌రావు, నాయిని నివాళులర్పించారు.

మళ్లీ మంటలు!

నిలిచిన చమురు నౌకల రాకపోకలు

బెదిరింపుల శకం ముగిసిపోయింది

హోర్ముజ్‌లో ఎవరి జోక్యాన్నీ సహించం: ఇరాన్

ఖమేనీ అంత్యక్రియల వేళ ఉద్రిక్త పరిణామాలు

మళ్లీ భారీ స్థాయిలో దాడులు చేస్తాం

ఖార్గ్ దీవిని స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్

వాషింగ్టన్ జూలై 8: మీడియా టుడే
పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. యుద్ధం నిలిపివేత వ్యవహారం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్నట్టుగా సాగుతోంది. తమ అనుమతి లేకుండా హోర్ముజ్ దాటుతున్నాయంటూ వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు చేయడంతో యుద్ధం మళ్లీ మొదలైంది. నౌకలపై దాడులకు ప్రతిగా ఇరాన్‌లోని కీలక రక్షణ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేయగా... దానికి దీటుగా స్పందిస్తూ కువైట్, బహ్రెయిన్ సహా గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపడ్డారు. ఇరాన్‌తో యుద్ధం నిలిపివేతకు సంబంధించిన అవగాహన ఒప్పందం ముగిసిపోయినట్టేనని.. ఇరాన్‌తో చర్చలతో సమయం వృథా తప్ప లాభమేమీ లేదని ప్రకటించారు. ఇరాన్‌పై తిరిగి భారీ స్థాయిలో దాడులకు దిగుతామని హెచ్చరించారు. ఇరాన్ చమురును విక్రయించుకునేందుకు ఇచ్చిన లైసెన్సును రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు.

ఇరాన్ దివంగత సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు కొనసాగుతున్న సమయంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తం గా మళ్లీ ఆందోళన మొదలైంది. దాడుల భయంతో హోర్ముజ్ మీదుగా చమురు నౌకల రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలాయి. ముడి చమురుకు మళ్లీ రెక్కలు వచ్చాయి. మన రూపాయి కూడా పతనమైంది. తమ అనుమతి లేకుండా హోర్ముజ్ జలసంధిని దాటేందుకు ప్రయత్నిస్తున్నాయంటూ మంగళవారం సాయంత్రం పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు చేసింది. దీనిపై మండిపడ్డ అమెరికా బుధవారం తెల్లవారుజామున హోర్ముజ్ జలసంధికి సమీపంలోని ఇరాన్ రేవు పట్టణాలు బందర్ అబ్బాస్, సిరిక్‌తోపాటు బందర్ మషెహర్, బుషెహర్, ఖేమ్మ దీవి తదితర ప్రాంతాల్లో కలిపి 80కిపైగా స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. డ్రోన్లు, క్షిపణి నిల్వ కేంద్రాలు, లాంఛర్లు, నిఘా, గగనతల రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేశామని తెలిపింది. ఏప్రిల్‌లో కాల్పుల విరమణ మొదలైన తర్వాత ఇవే తీవ్రస్థాయి దాడులలని పేర్కొంది. దీనికి ప్రతిగా బహ్రెయిన్‌లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీసలేమ్ ఎయిర్‌బేస్ సహా 85 అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ–9ను కూల్చివేసినట్టు ఐఆర్‌జీసీ ప్రకటించింది. పశ్చిమాసియా సముద్ర జలాల్లో అమెరికా యుద్ధ నౌకలు అంటూ ఆ దేశ సెంట్రల్ కమాండ్ బుధవారం విడుదల చేసిన వీడియోలోని దృశ్యం అమెరికా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, మరిన్ని దాడులు చేస్తామంటూ నిరంతరం బెదిరిస్తోందని.. దీనివల్ల అమెరికా సాధించేది ఏమీ ఉండబోదని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బఘర్ ఘలీబఫ్ స్పష్టం చేశారు.

'తాడిచర్ల' కేటాయింపు బీజేపీ కృషి వల్లే..

నష్టాల్లోకెళ్లిన సింగరేణిని మోదీ ప్రభుత్వమే ఆదుకుంది

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

హైదరాబాద్, జూలై 8 మీడియా టుడే
బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకుల సమష్టి కృషితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల మాత్రమే 'తాడిచర్ల–2' బొగ్గు బ్లాక్ కేటాయింపు సాధ్యమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ బ్లాక్‌ను వారి ప్రయత్నాల వల్లే సాధించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం అవాస్తవమని ఆయన మండిపడ్డారు. గతంలో కేంద్రంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి ఎందుకు కేటాయించలేకపోయారో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు కేంద్ర ప్రభుత్వం 'తాడిచర్ల–2' బొగ్గు బ్లాక్‌ను కేటాయించడం పట్ల తెలంగాణ ప్రజల తరఫున ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్న ఈ బ్లాక్ ద్వారా సింగరేణి సంస్థకు రూ.64,000 కోట్లకు పైగా ఆదాయం సమకూరనుందని, అలాగే దాదాపు 1,200 మంది నిరుద్యోగ యువతకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి సంస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, నష్టాల్లోకి నెట్టేస్తే.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే ఆ

సంస్థను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. కాగా, గత ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్‌లో భారీగా ఫేక్ అకౌంట్లు సృష్టించారని, వాటిపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిందేనని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కేవలం రెండున్నరేళ్ల కాలంలోనే సుమారు 2 వేల ఫేక్ అకౌంట్లు వెలుగుచూడటం ఆందోళనకరమన్నారు. ప్రస్తుతం ధరణిపై విచారణ జరుపుతున్న 'సిట్' పరిధిని వెంటనే విస్తరించాలని, 'భూభారతి'లో జరుగుతున్న అవకతవకలపైనా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. అవకతవకలు బయటపడుతున్న నేపథ్యంలోనే ప్రజల దృష్టిని మళ్లించేందుకే.. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరాన్ని కాస్తా "డ్రామేశ్వరం" గా మారుస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టాలని హితవు పలికారు.

పేద విద్యార్థికి అండ

10 శాతం డైట్ చార్జీలు పెంపు: సీఎం

రెండో త్రైమాసికం నుంచే అమలు

నిధులు లేవు, వచ్చే ఏడాది ఇద్దామన్నా ఒప్పుకోని సీఎం.. ఇవ్వాల్సిందేనని స్పష్టీకరణ

హాస్టళ్లు కాదు.. ఇక గురుకులాలనే నిర్మిద్దాం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల్లోని మెరిట్ విద్యార్థులకు శిక్షణా కేంద్రాలు

రూ.100 కోట్లతో హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు మరమ్మతులు

సంక్షేమశాఖలపై చంద్రబాబు సమీక్ష

అమరావతి, జూలై 8 : మీడియా టుడే
ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు చెల్లించే డైట్ చార్జీలను 10 శాతం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులున్నాయని... వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థికశాఖ అధికారులు సూచించగా, లేదు.. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ చార్జీలను పెంచాలని సీఎం స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని, దీనికి తగినట్లుగానే వారికి అన్ని రకాల అవకాశాలు అందాలన్నారు. మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతోపాటు పోషకాహారాన్నీ అందించాల్సిన అవసరముందన్నారు. సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, దీనికోసం పెద్దఎత్తున గురుకులాల నిర్మాణం

చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. "హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లలో నెట్ జీరో విధానాన్ని అమలుచేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్సిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. అక్కడ మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలి. అన్నీ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లకు మెయింటినెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీనికోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నతవిద్య, పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలి. విద్యతో సమానంగా శిక్షణ ఉండాలి. ఉత్తమ ఉపాధ్యాయులను నియమించి, నాణ్యమైన శిక్షణ ఇప్పించాలి. హాస్టళ్లు, గురుకులాల్లో ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థులకోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేయాలి. ఈ మేరకు పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించాలి. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలను మ్యాపింగ్ చేసి, నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు తగినట్టు తయారుచేయాలి. హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేలా వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు దత్తత తీసుకునేలా వారితో సంప్రదింపులు జరపాలి. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళు, ఆశ్రమ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల నెట్‌వర్కింగ్ చేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లలో స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యా, వైద్యసేవలు అందించే వాళ్లకు అవకాశం కల్పించాలి" అని చంద్రబాబు సూచించారు. పేదలు, బలహీనవర్గాలకు సంక్షేమం అందించడమే కాదు..వారి జీవనోపాధిని మెరుగుపరిచి మరింత ఆదాయాలు సమకూర్చేందుకు అన్నీ మార్గాలను అన్వేషించాలని సీఎం కోరారు. ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమం, మెప్మా, డ్వాక్రా పథకాల ద్వారా ఉపాధి కల్పించడంతో పాటు పీ4 ద్వారా సాయం అందాలన్నారు.

'మూణ్నెల్లు ఇరిగేషన్‌ను అప్పగించు

నీళ్లు తేకపోతే రాజకీయాల నుంచి వైదొలగుతా

సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్

హైదరాబాద్, జూలై 8: మీడియా టుడే
'నీకు కేసీఆర్ అవసరం లేదు.. నేను చాలు. నాకు మూడు నెలల పాటు ఇరిగేషన్ శాఖను అప్పగించు... నీళ్లు ఎలా తేవాలో నీకు చూపిస్తా. ఒకవేళ తేలేకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. ఇందుకు నువ్వు సిద్ధమేనా?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచమంతా చుక్క చుక్క నీటిని ఒడిసిపడుతుంటే... రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ. గోదావరి జలాలను రేవంత్‌రెడ్డి వృథాగా కిందకు జారవిడుస్తున్నారని ఆరోపించారు. గోదావరి నదిలో సమ్మక్క బ్యారేజీ వద్ద నిమిషానికి లక్ష క్యూసెక్కుల వరద ఉంటే.. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా 2,542 క్యూసెక్కుల నీటిని మాత్రమే ఎందుకు లిఫ్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. సమ్మక్క బ్యారేజీ వద్ద 76 మీటర్ల ఎత్తులో నీళ్లున్నాయని, 71 మీటర్ల వద్దే దేవాదుల మోటార్లను నడపొచ్చని తెలిపారు. అయినా వాటిని ఆన్ చేయకపోవడంలో రేవంత్, ఉత్తమ్‌లది నేరపూరిత నిర్లక్ష్యమేనని వారిని ఉరి తీసినా పాపం లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకోవడానికే పొలాలను ఎండబెడుతున్నారని ఆరోపించారు. గోదావరిలో ఇంత వరద ఉన్నా... ఉమ్మడి వరంగల్ జిల్లాలో 75 నుంచి 80 శాతం చెరువులు ఎండిపోయి ఎడారిలా మారుతోందని.. ఇద్దరు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నోరు మెదపడం లేదేమన్నారు. సమ్మక్క బ్యారేజీపై చర్చకు అసెంబ్లీ నిర్వహిస్తారా? నేను సిద్ధంగా ఉన్నాను. అబద్ధాలకు నోబెల్ బహుమతి ఉంటే అది రేవంత్‌రెడ్డికే వస్తుంది. అబద్ధాలకు అంగీ లాగు వేస్తే అది రేవంత్‌రెడ్డి... ఆయన పేరును అనుముల రేవంత్‌రెడ్డికి బదులు అబద్ధాల రేవంత్‌రెడ్డి అని మార్చుకుంటే సరిపోతుంది' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది

- ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 08: కొద్ది రోజుల క్రితం హనుమకొండలో నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన ఆ క్షణాలు ఇంకా నా మదిలో సజీవంగానే ఉన్నాయి అని ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతూనే నా కోసం ఎదురుచూసిన ఆ చిన్నారి... నన్ను చూడగానే అతని ముఖంపై విరిసిన ఆ చిరునవ్వు... ఇవన్నీ ఎప్పటికీ మరువలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. అతని శరీరం వ్యాధితో పోరాడినా, అతని మనసు మాత్రం అపారమైన ధైర్యంతో నిలిచింది. అంతటి బాధను అనుభవిస్తూ కూడా జీవితం పట్ల అతను చూపిన ఆశ, ఆత్మవిశ్వాసం ఎంతో విలువైనవి. అలాంటి ధైర్యవంతుడైన చిన్నారి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం ఎంతో బాధాకరం. నిరంజన్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీరని దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. ప్రియమైన నిరంజన్... నువ్వు చూపించిన చిరునవ్వు, ధైర్యం, నువ్వు పంచిన ప్రేమ నా హృదయంలో ఎప్పటికీ నిలిచిపోతాయి. నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నిరంజన్ అంత్యక్రియలకు హాజరైన జనసేన నాయకులు, కార్యకర్తలు జనసేన అధ్యక్షులు,ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమాని నిరంజన్ అంత్యక్రియలు వరంగల్ జిల్లా, హన్మకొండలో బుధవారం జరిగాయి. జనసేన నాయకులు, కార్యకర్తలు నిరంజన్ అంత్యక్రియలకు హాజర య్యారు. జనసేన ప్రధాన కార్యదర్శి శ్రీ తాళ్ళూరి రామ్, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్, వరంగల్ కోఆర్డినేటర్ ఎం. దామోదర్ రెడ్డి ఫోన్ ద్వారా నిరంజన్ తల్లిదండ్రులతో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నాయకులు గడ్డం రాకేష్, మేరుగు శివకోటియాదవ్, గాదే పృద్వి, బర్ల శివ నిరంజన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్థానిక నాయకులు కందికొండ రామ్ చరణ్, ఎలబోయిన డేవిడ్, అజ్మీర రాజేందర్, అనుదీప్, సురేష్, అభిలాష్, దయాకర్, అంజి, శివాజీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ జాతీయ పార్క్ పరిరక్షణ కోసం సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తలేరు

ఇది తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది - ఇది హృదయ విదారకం - సేవ్ కేబీఆర్ సంస్థ



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 08: హైదరాబాద్ వాసులు పర్యావరణ ప్రేమికులు సంతోషపడ్డారు కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఉన్న చెట్లను సుప్రీం కోర్టు(మే 18, 2026 నాటి స్టే ఆర్డర్) రక్షించిందని అని. కానీ ప్రస్తుతం అక్కడి పరిస్థితులు గమనిస్తే ఆలా లేవు. రేవంత్ రెడ్డి పాలన చట్టబద్ధమైన పాలన ఇస్తుంది అని మేము నమ్మాము అని సేవ్ కేబీఆర్ సంస్థ సభ్యులు అన్నారు. కానీ, ఇప్పుడు నిద్రలేవగానే అవే చెట్ల చుట్టూ ఎక్స్‌కవేటర్లు తవ్వుతుండటాన్ని చూస్తున్నాము. చెట్టు అంటే కేవలం దాని కాండం మాత్రమే కాదు. దాని వేర్లు, దాని కింద ఉన్న నేల, మరియు చుట్టుపక్కల ఉన్న పర్యావరణ వ్యవస్థ దానిని సజీవంగా ఉంచుతాయి. చెట్టును అలాగే వదిలేసి, వీటికి ఆటంకం కలిగిస్తే, సుప్రీం కోర్టు ఆదేశాన్ని నిజంగా గౌరవిస్తున్నారా---లేక కేవలం ఒక సాంకేతిక అంశంగా పరిగణిస్తున్నారాజస్టిస్‌లు బి.వి. నాగారత్న మరియు ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ద్వారా, కేబీఆర్ జాతీయ పార్క్ చుట్టూ ఉన్న 25--35 మీటర్ల పర్యావరణ సున్నిత ప్రాంతంలో చెట్లను నరకవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయినప్పటికీ, హైదరాబాద్ వాసులు ఈ రోజు చూస్తున్న దృశ్యాలు, ఆ రక్షణను దాని నిజమైన స్ఫూర్తితో గౌరవిస్తున్నారా లేదా అనే దానిపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఇది ఇకపై ఒక ప్రజా అభివృద్ధి ప్రాజెక్టులా అనిపించడం లేదు. పర్యావరణ ఆందోళనలు, ప్రజా వ్యతిరేకత, మరియు న్యాయపరమైన జోక్యం ఉన్నప్పటికీ, హెచ్-సిటీ ఫ్లైఓవర్లను ఎలాగైనా పూర్తి చేయాలనే ఒక దురుద్దేశపూరిత ప్రయత్నంలా ఇది అనిపిస్తోంది. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమీషనర్, జీహెచ్ఎంసీ ఆన్‌లైన్, తెలంగాణ సీఎంఓ, ఎంఓ ఈఎఫ్‌సీసీ, రాహుల్‌గాంధీ, ఐఎన్‌సీ ఇండియా మరియు సంబంధిత అధికారుల ందరికీ మా విజ్ఞప్తి: దయచేసి సుప్రీంకోర్టు ఉత్తర్వులను అక్షర రూపంలోనూ, స్ఫూర్తి రూపంలోనూ గౌరవించేలా చూడండి. హైదరాబాద్ యొక్క చివరి గొప్ప పచ్చని ఊపిరితిత్తులకు రక్షణ అవసరం--- కాంక్రీటు కింద నెమ్మదిగా మరణించడం కాదు.

స్పష్టత, ఆత్మవిశ్వాసాలతో విజయం తథ్యం

ప్రాంగణ నియామకాల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థులకు టీఎంసీజీ డైరెక్టర్ మార్గదర్శనం

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 8 : హెచ్ఆర్ ఇంటర్వ్యూలో విజయం సాధించడం అంటే పరిపూ ర్ణమైన సమాధానాలు ఇవ్వడం కాదని, స్పష్టత, ఆత్మవి శ్వాసం, లక్ష్యంతో స్పందించడమేనని శిక్షణ, మార్గదర్శ కత్వం, కెరీర్ గైడెన్స్ (టీఎంసీజీ) సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 2027 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల కోసం 'హెచ్ఆర్ ఇంటర్వ్యూ ప్రశ్నలపై పట్టు సాధించడం' అనే అంశంపై బుధవారం ఆమె కెరీర్ కు సిద్ధం చేసే కార్యక్రమాన్ని ఆన్ లైన్లో నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలోని టీఎంసీజీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి డాక్టర్ మాథ్యూ మాట్లాడుతూ, ఒక బలమైన రెస్యూమే ఇంటర్వ్యూ అవకాశాన్ని కల్పించగలిగిన ప్పటికీ, ఒక అభ్యర్థికి తుది ఉద్యోగ ఆఫర్ లభిస్తుందా, లేదా అనేది తరచుగా హెచ్ఆర్ రౌండే నిర్ణయిస్తుందని ఆమె పేర్కొన్నారు. హెచ్ఆర్ ఇంటర్వ్యూల సమయంలో రిక్రూటర్లు నిజంగా ఏమి చూస్తారో అర్థం చేసుకోవడంలో విద్యార్థులకు సహాయపడటంపై ఈ ముఖాముఖి కార్యక్రమం దృష్టి సారించింది. ఇందులో సమర్థవంతమైన స్వీయ పరిచయాలు, బలాలు, బలహీనతలు, విజయాలు, కెరీర్ లక్ష్యాలపై సాధారణంగా అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చే వ్యూహాలు, ఆత్మవిశ్వాసంతో మాట్లాడే పద్ధతులు, ఇంటర్వ్యూ పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేసే సాధారణ తప్పుల వంటి అంశాలను చర్చించారు. విద్యార్థులు తమ స్వభావానికి అనుగుణంగా సహజ సిద్ధంగా వ్యవహరించాలని, తమ ఆకాంక్షలను సమర్థవంతంగా వ్యక్తీకరిం చాలని, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని డాక్టర్ మాథ్యూ ప్రోత్సహించారు. సాంకేతిక నైపుణ్యం అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని, అయితే సంభాషణా నైపుణ్యాలు, సరైన వైఖరి అభ్యర్థులకు వాటిని దక్కించుకోవడంలో సహాయప డతాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సెషన్ ఆసక్తికరమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిసింది. దీనిలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, నియామక ప్రక్రియపై ఆచరణాత్మక అవగాహన పొందారు. ఈ కార్యక్రమం తమ ఇంటర్వ్యూ సన్నద్ధతను మెరుగుపరిచినందుకు, రాబోయే ప్రాంగణ నియామకాల కోసం ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేసినందుకు, ఇందులో పాల్గొన్న విద్యార్థులు కృతజ్ఞతలను తెలియజేశారు.

రాష్ట్ర యువజనకాంగ్రెస్ కార్యదర్శి అంజనీఅధ్వర్యంలో ఘనంగా వై.యస్.ఆర్ జయంతి

నేలకొండపల్లి జూలై 8 మీడియా టుడే

నేలకొండపల్లి మండల కేంద్రంలోని పోట్టి శ్రీరాములు సెంటర్ లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో బుధవారంఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకేక్ కట్ చేసి పులిహార పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసలసీతారాములు,జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకుడు నెల్లూరి భద్రయ్య,ఖమ్మం జిల్లా సెక్రెటరీ రేగురి వాసవి,జిల్లా కాంగ్రెస్ నాయకులు,మామిడి వెంకన్న, కుక్కలహనుమంతరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతులసత్యనారాయణ, దోసపాటి శేఖర్,నేలకొండపల్లి మాజీ సర్పంచ్.వంగవీటి నాగేశ్వరరావు,రాయపూడి నవీన్,యడవల్లి సైదులు,మానుకొండ దుర్గారావు, కందిమల్ల హరి,ఈవూరిశ్రీనివాసరెడ్డి,సూరేపల్లి రవి,వివిధ గ్రామాల సర్పంచులు బాణావతి అశోక రాణి, రాయపూడిరామారావు, పవన్,బాణవత సైదులు,గుండపనేని లక్ష్మణరావు, కుక్కల నరేష్,లక్కం ఏడుకొండలు , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాజా మియా, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు గోపి ఉపేందర్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యనెంబర్ గుడిబోయిన వెంకటేశ్వర్లు,గండు సైదులు,వడ్డే జగన్,రమేష్ ,పొట్ట పెంజర్ రవి,నరసయ్య యాదవ్, కొమ్మనబోయిన సీతారాములు,షేక్ సుభాన్, మైసా శంకర్ ,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్, సోమన బోయిన సాయి నవీన్,మారుతి కోటి,పసుపులేటి ఉపేందర్,మన్నె నరేష్,కోడిరెక్కల వినోద్,గట్టికుండ్ల విజయ్, రాయపూడి రోహిత్ , నల్లని మల్లికార్జున్ , కొండ ఉపేందర్ ,కొమ్మూరు నరేష్ ,ఉన్నమోదుగల శీను,కైలాస్ గోపి,మారగాని అంజయ్య,కాసానిలింగయ్య,రాంబాబు,కడియాలనరేష్,గట్టికొండ గాలిబు,లింగం వెంకన్న,తాత అఖిల్,సురుగు శ్రీకాంత్ జాన్

రెడ్డి,చెరుకు రంగయ్య,కొమ్మూరి నరేష్, కుమ్మరి వీరబాబు ,సమ్మటి శివ గణేష్ ,మత్కాల రామకృష్ణ, మేకపోతుల సురేష్ , కైలాసపు వెంకటేష్,ముంద్రా నాగప్రసాద్, గారపాటి లక్ష్మీ నారాయణ, బండి వెంకటేష్, మేకపోతుల, అయితనబోయిన రవి, భూక్యసిత్య,దేశ బోయిన భాను,నంబూరి రామారావ ,నంబూరి నరేందర్,మల్లికార్జున్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి



అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 8 : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడ కమాన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అరుదైన ప్రజానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. అధికారాన్ని ప్రజాసేవకు సాధనంగా మలుచుకుని, పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, మైనారిటీలు, గిరిజనులు, దళితులు ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. 2003లో చేపట్టిన చారిత్రాత్మక ప్రజాప్రస్థాన పాదయాత్ర ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి పరిష్కారానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చారని, 108 అంబులెన్స్, 104 ఆరోగ్య సేవలు ద్వారా అత్యవసర వైద్య సేవలను ప్రజల ఇంటి వద్దకే చేర్చారని తెలిపారు. అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేశారని, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు వేగం తీసుకొచ్చి లక్షల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో కృషి చేశారని చెప్పారు. విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు సామాజిక భద్రత, మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో విశేష మార్పు తీసుకొచ్చారని కొనియాడారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరాలనే లక్ష్యంతో పనిచేసిన నాయకుడు వైఎస్సార్ అని శశిధర్ రెడ్డి అన్నారు. పదవులు శాశ్వతం కాకపోయినా ప్రజల హృదయాల్లో సంపాదించిన స్థానం శాశ్వతమని, అందుకే నేటికీ వైఎస్సార్ పేరు కోట్లాది మంది ప్రజలు గౌరవంగా స్మరించుకుంటున్నారని పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గం, సంక్షేమ పాలన, పేదల పట్ల ఉన్న నిబద్ధత నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలిపారు. ఆయన ఆశయాలు, విలువలను కొనసాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజలకు అండగా నిలుస్తుందని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, మెంబర్ మల్లేష్ యాదవ్, మహేష్,చుక్క రెడ్డి, కృష్ణ యాదవ్, సురేష్ నాయక్, మస్తాన్ నాయుడు, గోవిందు, రమేష్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బి.ఎల్.ఓ అధికారులకు సహకారం అందించిన థోండి రమణ

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 8 : ఆర్మూర్ పట్టణంలో బుధవారం టీచర్స్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ నందు కాలనీవాసులకు ఎస్.ఐ.ఆర్ ఫారం లు నింపుతూ బి.ఎల్. ఓ లకు సహకారం అందించిన బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ, ఎస్.ఐ.ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిద్దాం ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూద్దామన్నారు ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది. మీ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలంటే మీ పేరు ఓటరు జాబితాలో ఉండటం అత్యంత అవసరం అందుకే ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హులైన పౌరుడు పాల్గొని అవసరమైన ఫారములు సకాలంలో నింపాలని మీ పేరు ఓటరు జాబితాలో కొత్తగా నమోదు చేయాలన్నా, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు చేయాలన్నా, తప్పులను సరిదిద్దాలన్నా, సంబంధిత ఫారములను పూర్తి చేసి ఎన్నికల అధికారులకు అందజేయండి ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను ఒకసారి తప్పకుండా పరిశీలించాలని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని థోండి రమణ తెలిపారు.

బాల రాముని బంగారు ధనుస్సును దర్శించుకున్న జెస్సు అనిల్

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 8 : అయోధ్య శ్రీ బాల రాముని పవిత్ర బంగారు పాదుకలు మరియు బంగారు ధనస్సు చల్ల శ్రీనివాస్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తుల సందర్శనార్థం సనాతన ధర్మ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లో విస్తరింపజేయాలనే సంకల్పంతో పర్యటిస్తున్న సందర్భంగా ఆర్మూర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రత్యేక పూజలు జరిపించి భక్తుల సందర్శనార్థం ఉంచడమైనది. కావున నేను సైతం ఆ బాలరాముని ధనుస్సును, బాణాన్ని, పాదుకాలను దర్శించుకోవడం జరిగిందని బిజెపి సీనియర్ నాయకులు జెస్సు అనిల్ అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

మహిపాల్ రెడ్డి గారి మాతృమూర్తి భసిగూడెం అనసూయ మృతి తెలుసుకొని నివాళి అర్పించి కుటుంబ సభ్యులు

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 8 న్యూస్, మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని మీర్ పేట్ డివిజన్ ధాతు నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భసిగూడెం బలవంత రెడ్డి, భసిగూడెం మహిపాల్ రెడ్డి గారి మాతృమూర్తి భసిగూడెం అనసూయ మృతి వార్త తెలుసుకొని నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు నాయకులు సామ భూపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు.

లక్షల కోట్లు ఖర్చు- చుక్కనీరు ఇవ్వలేని దుస్థితి

కాళేశ్వరం వద్ద కొనసాగుతున్న మట్టి నమూనా పరీక్షలు

2020లోనే బ్యారేజీల వద్ద లికేజీలను గుర్తించారు

భూగర్భ పరీక్షలకు చేయకుండా నిర్మాణం: లక్ష్మారెడ్డి

మట్టి నమూనా పరీక్షలు చేస్తున్న KLR ఇండస్ట్రీస్

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 8 న్యూస్, భూగర్భ పరీక్షలు చేయకుండానే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చేపట్టారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఖ్రీతీ ఇండస్ట్రీస్ తరపున మట్టి నమూనా పరీక్షలు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారెజీల డ్రిల్లింగ్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పిల్లర్లు కుంగటానికి ప్రధాన కారణం మట్టి నమూనా పరీక్షలు చేయకుండా నిర్మాణాలు చేపట్టడమేనని అన్నారు. 2020లోనే 2 లీకేజీలు గుర్తించినట్లు అధికారులు తెలిపారని ఖూ= చెప్పారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరించారని లక్ష్మారెడ్డి తెలిపారు.?లక్షల కోట్లు వృధా అయినా చుక్కనీరు అన్నదాతలకు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందని కిచ్చెన్నగారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యారేజీ వద్ద 15 -- 30 మీటర్ల లోతుగా మట్టి నమూనా పరీక్షలు చేయాల్సి ఉన్నా... నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా బ్యారెజీలను నిర్మించిందని కిచ్చెన్న తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారెజీల విషయంలో శాస్త్రీయ నివేదిక, జియో టెక్నికల్, చీణూూ నిబంధనలు పాటించకపోవటం వల్లే బ్యారెజీలు దెబ్బతిన్నాయని తెలిపారు. గత పాలకులు సరైన ప్రమాణాలు పాటించకపోవటం వల్ల నేటి ప్రభుత్వం అదనపు భారం పడుతుందని.. KLR అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ MLA KLR కిచన్న, లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు YSR జేయంతి వేడుకలు

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 8 న్యూస్, మరణం లేని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జేయంతి సందర్భంగా ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 బాలాపూర్ చౌరస్తా లో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గణనివాళులు అర్పించారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ప్రాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి వారితోపాటు యూత్ స్టేట్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, మాజీ కోష్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, ంఎషవశ్రీశ్రీ అధ్యక్షులు. మాదరి శ్రీనివాస్, కాంటెస్టెడ్ కార్పొరేటర్స్,ధరవాత్ స్వామినాయక్, మండల్ ఉప అధ్యక్షులు వరి కుప్పల శివ, మహిళా అధ్యక్షులు కాట్నే పద్మశ్రీ స్టేట్ మహిళాసెక్రటరీ ఎర్రవల్లి అరుణ ఆలేటి గిరిబాబు ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ నాయకులు మట్ట సత్యనారాయణ, జెగన్ గుడేటి నర్సింహా కేతావత్ చిన్న మిర్యాల ప్రసాద్ పాల్గొన్నారు

వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 08 న్యూస్, ఇబ్రహీంపట్నం బొంగుళూరు గేటు లో గల కళ్యాం జంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన శివ కుమార్ మరియు పూజల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గుడెపు ఇంద్రసేన, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, పుట్టగల్ల జగన్, గట్టు బాలకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఓటర్ల పై చర్య తీసుకోవాలి

నారాయణఖేడ్ నియోజకవర్గం, నాగల్గిద్ద మరియు కంగ్టి మండలాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో కర్ణాటక వాళ్ళ యొక్క ఓటర్ ఐడిలు, రేషన్ కార్డు మరియు ఆరోగ్య శ్రీ కార్డు కలిగి ఉన్న వారి ఓట్లనుతొలగించాలని KVPS జిల్లా కార్యదర్శి ఎస్. గణపతి మరియు ప్రాంతవాసులు మాట్లాడుతూలి నాగల్గిద్ద మరియు కంగ్టి మండలాల సరిహద్దు ప్రాంతాల్లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తులు, ఇక్కడ కూడా స్థానిక నివాసితులుగా చూపించుకుంటూ అక్రమంగా ఓటర్ ఐడిలు, రేషన్ కార్డు మరియు ఆరోగ్య శ్రీ కార్డు పొందుతున్నారు. దీనివల్ల జరుగుతున్న పరిణామాలు:1. అసలైన ఓటర్లకు అన్యాయం: కర్ణాటక మరియు తెలంగాణ రెండు చోట్లా ఓటు హక్కు కలిగి ఉండటం వల్ల, స్థానికంగా నిజమైన అర్హత కలిగిన ఓటర్లు సంక్షేమ పథకాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.2. రాజకీయపరమైన ఇబ్బందులు: ఓటర్ల జాబితాలో ఇలాంటి అక్రమ నమోదుల వల్ల స్థానిక రాజకీయాల్లో అసలైన ఓటర్ల ప్రాధాన్యత తగ్గుతోంది.కావున, దయచేసి సంబంధిత అధికారులతో ప్రత్యేక విచారణ జరిపించి, నాగల్గిద్ద మరియు కంగ్టి మండలాల్లో రెండు చోట్లా ఓటర్ ఐడిలు మరియు రేషన్ కార్డులు కలిగి ఉండి, అక్రమంగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారి వివరాలను సేకరించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆ ఓట్లను వెంటనే తొలగించాలని అధికారులను కోరుచున్నాము.స్థానిక ఓటర్ల హక్కులను కాపాడవలసిందిగా కోరుచున్నాం ,ఇట్లు,ఖఎూూ జిల్లా కార్యదర్శి ఎస్. గణపతి నాగల్గిద్ద మరియు కంట్టి మండల వాసులు, జాదవ్ దత్త సాయి, కురుమ సాచిన్, స్వామి, సాయినాథ్, ప్రశాంత్, హన్మంత్

ఈనెల10నజరిగేవిద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

వామపక్షవిద్యార్థిసంఘాల బంద్ - కుడివైఎఫ్ఐపాలేరు డివిజన్ పూర్తి మద్దతు

డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ

నేలకొండపల్లి,జూలై 8,మీడియా

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల10వతేదీన నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పాలేరు డివిజన్ కమిటీ పూర్తి మద్దతుప్రకటిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షురాలుభూక్య వనజ స్థానిక రావెళ్ల సత్యం భవనం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు.రాష్ట్రంలోని విద్యార్థులు ప్రస్తుతం అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేకపోవడం, మెస్ నిర్వహణలో లోపాలు, పెరుగుతున్న ఫీజుల భారం, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం, అధ్యాపకుల ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం వంటి సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయని అన్నారు.విద్యను ప్రతి విద్యార్థి హక్కుగా గుర్తించి నాణ్యమైన, అందుబాటులో ఉండే విద్యను ప్రభుత్వం కల్పించాలని, విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించి పెండింగ్‌లో ఉన్న విద్యార్థి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కు పాలేరుడివిజన్ పరిధిలోని విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు మరియు ప్రజాసంఘాల నాయకులు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

నేటి యువతే... రేపటి నాయకత్వం!

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్)
జూలై 08 న్యూస్

యువశక్తే దేశానికి బలం... సమాజానికి భవిష్యత్తు...నాయకత్వం అనేది పదవి కాదు... ప్రజల కోసం పనిచేసే బాధ్యత. సమాజ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ముందుండే యువతే నిజమైన నాయకులు.మన ప్రాంత అభివృద్ధి కోసంమన ప్రజల సంక్షేమం కోసం.సేవా భావంతో ముందుకు సాగుదాం.యువత రాజకీయాలపై అవగాహన పెంచుకుని, ప్రజాసేవలో భాగస్వాములై, నైతిక విలువలతో కూడిన నాయకత్వాన్ని నిర్మిద్దాం. "నేటి యువతే... రేపటి నాయకత్వం" మీ అడుగు... సమాజ అభివృద్ధికి నాంది కావాలి. సేవే లక్ష్యం -- ప్రజలే బలం సిల్వేరి సాంబశివ బాలాపూర్ 62వ డివిజన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై దాడి ఘటనను ఖండించిన అధ్యాపకులు

భైంసా జూలై 8 మీడియా టుడే జిల్లా ప్రతినిది

:భైంసాలోని గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌పై జరిగిన దాడి ఘటనను అధ్యాపకులు, సీపీడీసీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఘటనకు నిరసనగా బుధవారం కళాశాల ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం సాయంత్రం పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సందర్భంగా ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఒక విద్యార్థి కాపీ కొడుతున్నట్లు గుర్తించి అతని ఆన్సర్ బుక్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన విద్యార్థి ప్రిన్సిపాల్ చేతిలోని ఆన్సర్ బుక్‌ను బలవంతంగా లాక్కొని చించి వేసి, అనంతరం ప్రిన్సిపల్ పై భౌతిక దాడికి పాల్పడ్డాడు.ఈ ఘటనను అడ్డుకునేందుకు అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లు, కళాశాల సిబ్బంది ప్రయత్నించగా వారిని కూడా తోసివేసి, సమీపంలోని గోడపై నుంచి దూకి నిందితుడు పరారయ్యాడు.ఘటనపై అధ్యాపకులు, సీపీడీసీ అధ్యక్షుడు డాక్టర్ నాగేష్, జనరల్ సెక్రటరీ మనోజ్ తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యాపకులు, ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తున్న అధికారులపై ఇలాంటి దాడులు తీవ్రంగా ఖండించదగ్గవని, విద్యాసంస్థల్లో ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు శాఖ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఓవైసీ బ్రదర్స్ కు హైడ్రా వర్తించదా, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 8 : ఎఫ్ టి ఎల్ లో ఉన్న ఫాతిమా కాలేజ్ ను ఎందుకు తొలగించరు. పేదల ఇల్లు కూల్చడానికి హైడ్రా పనిచేస్తుందా అని ప్రశ్నించిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఓవైసీ బ్రదర్స్ ఎఫ్ టి ఎల్ లో నిర్మాణం చేసిన ఫాతి మా కాలేజ్ ను తొలగిస్తామని చెప్పిన హైడ్రా కమిషనర్ మూడు సంవత్సరాలుగా ఎందుకు తొలగించడం లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పేదలు, సామాన్య ప్రజల ఇల్లు కూల్చడానికే హైడ్రా పని చేస్తుందా ఓవైసీ బ్రదర్స్ కు హైడ్రా వర్తించదా అని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల క్రితం ఓవైసీ బ్రదర్స్ కు సంబంధించిన ఫాతిమా కాలేజ్ ను తొలగిస్తామని చెప్పిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైసీ బ్రదర్స్ కు భారతదేశ చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు. ఓవైసీ బ్రదర్స్ పై రాజ్యాంగ చట్టాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. హిట్లర్ రేవంత్ రెడ్డి ఓవైసీ బ్రదర్ కు మద్దతు ఇస్తున్నందుకు రెచ్చిపోతు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులకు బెదిరించడం మానుకోవాలని హెచ్చరించారు.

అల్వాస్ గూడ గ్రామ పరిధి లోని కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం నుండి తగిన నిధులు

మంజూరు చేయించాలని వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు కలసి కేఎల్ ఆర్ (KLR)గారికి వినతి

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 8 న్యూస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవారు మల్లా రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు కలసి కే ఎల్ ఆర్ (KLR)గారికి వినతి. ముఖ్యంగా ఈ రోజు కే ఆర్ ఆర్ హిల్స్ కాలనీ, ఎస్ ఆర్ హిల్స్ కాలనీ,న్యూ తిరుమలనగర్ కాలనీ,హనుమాన్ నగర్ కాలనీ,శ్రీ వెంకటేశ్వర కాలనీ (పాత 24 డివిజన్),ఎం ఆర్ ఆర్ కాలనీ (పాత 26 డివిజన్)జయ శంకర్ కాలనీ లకి సంబందించిన ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు,సభ్యుల తో కలిసి మేము మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి గారితో కాలనీల సమస్యల గురించి చర్చించటం జరిగింది. కాలనీలు ఏర్పాటై దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదు అని చాలా వరకు అంతర్గత రోడ్లు లేవని వర్షాలు కురిస్తే మాత్రం కాలనీల ప్రజలు బయటికి రాలేని పరిస్థితి నెలకొందని కొన్ని కాలనీల్లో అయితే ఇంకా పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరగలేదని ఆయా కాలనీల సభ్యులు కే ఎల్ ఆర్ గారికి తో ఆవేదన వ్యక్తం చేస్తూ మా కాలనీల లో డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించి అభివృద్ధి కి సహకరించాలని కాలనీల సభ్యులు కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కే ఎల్ ఆర్ (KLR) గారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు సంక్షేమం అటు అభివృద్ధి రెండింటికి కట్టుబడి ఉందని కొత్తగా ghmc లో విలీనం అయిన మున్సిపాలిటీలనుఅధిక మొత్తంలో నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇటీవల కొత్తగా ఏర్పడిన డివిజన్ల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించటం జరిగిందని కే ఎల్ ఆర్ గారు చెబుతూ ఇప్పటికే బడంగ్ పేట సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అయితే ఇవాళ నా దృష్టికి వచ్చిన మీ సమస్యలను పరిష్కరిస్తామని ఈ విషయమై శంషాబాద్ జోనల్ కమిషనర్ గారి తో మాట్లాడి అభివృద్ధి పనులకి సంబంధించి అంచనాలు వేయించి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు గారి ద్వారా నిధులు మంజూరు అయ్యేలా నా వంతు కృషి చేస్తానని అసోసియేషన్ సభ్యులకు కే ఎల్ ఆర్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి (ఎం ఆర్ ఆర్ కాలనీ అధ్యక్షుడు)గారితో పాటు కే ఆర్ ఆర్ హిల్స్ కాలనీ అధ్యక్షుడు ఎల్ తిరుపతి రెడ్డి,మాజీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,శివారెడ్డి,మల్లేష్ హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణ ,ఉమా మహేశ్వర్ రావు,సత్య నారాయణ, శ్రీకాంత్ ,ఉపేందర్,న్యూ తిరుమల నగర్ కాలనీ అధ్యక్షుడు యాదయ్య, ప్రభాకర్ , ఎస్ ఆర్ హిల్స్ కాలనీ సభ్యులు శివకుమార్, విద్యాసాగర్,మురళి నాయక్ ,లింగయ్య నాయక్ శ్రీ వెంకటేశ్వర కాలనీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి,జయశంకర్ కాలనీ అధ్యక్షుడు కె సంజీవ,జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

- కాకి ఈశ్వర్ ముదిరాజ్ గారి దాతృత్వంతో నూతన విగ్రహం

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 08,న్యూస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పేదల పెన్నిధి, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలంలోని ఇటీవల కురిసిన గాలి వానకు ఇక్కడి వైఎస్సార్ విగ్రహం పడిపోయి విరిగిపోగా... ప్రముఖ దాత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ గారు స్పందించి, తన సొంత ఖర్చులతో నూతన విగ్రహాన్ని అందజేశారు. వారి ఆధ్వర్యంలోనే విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించి .ఆయన చేసిన సేవలను స్మరించుకున్నా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, కోట్లాది మంది ప్రజల గుండె చప్పుడు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి విప్లవాత్మక పథకాలతో ఆయన ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు పూయించారు.??ప్రజా ప్రస్థానం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, నభూతో నభవిష్యతి అన్న చందంగా పరిపాలన సాగించిన ధీశాలి ఆయన."??మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధితో పాటు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వైఎస్సార్ ఆశయాలే మనకు మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, పేద ప్రజల పక్షాన నిలబడి సేవ చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని దేప భాస్కర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాకి అల్లే కుమార్, ×చీఖజ నడికూడ శివ, రాజు నాయక్,పాండు నాయక్, పోతార్ల తిరుపతయ్య, రాఘవేందర్ రెడ్డి ,లాజర్

సర్పంచులు గోల్కొండ రాజు, దేవేందర్ నాయక్,నందుపల్లి నర్సింహా గోపాల్ నాయక్, నర్సింహ గౌడ్, ఈశ్వర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్,ఉపసర్పంచులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామడుగు మండలంలో ఘనంగా "పోలీస్ మీ కోసం" కార్యక్రమం

-పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 08 : సైబర్ నేరాలు, డ్రగ్స్ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని కమిషనరేట్ పరిధిలో మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని సీపీ గౌష్ ఆలం తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వెలిచాల గ్రామం, రామడుగు మండలంలో బుధవారం "పోలీస్ మీ కోసం" అవగాహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాలను పోలీసు ఉన్నతాధికారులు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సుకు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు దాదాపు 500 మందికి పైగా భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు.వాటిలో ముఖ్యంశాలు: సాంకేతికతతో నిఘా సీసీటీవీల ఏర్పాటు వెలిచాల గ్రామంలో పాత కెమెరాల స్థానంలో నలభై అధునాతన సాంకేతికతతో కూడిన కొత్త సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం, పట్టణం, మరియు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూల సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో లోపాలను అధిగమిస్తూ మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.సైబర్ నేరాలు గేమ్స్ పై అవగాహన: ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల సైబర్ పట్ల, వాటి వల్ల జరిగే నష్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడటం లేదా డబ్బులు నష్టపోవడం వంటి ఘటనలు కరీంనగర్ జిల్లాలో కూడా వెలుగు చూస్తున్నాయని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల నిర్మూలన: యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్, రామడుగు ఎస్సై రాజు మరియు స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావుస్థానిక పోలీస్ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'సర్' లోపాలను గుర్తించి సరి చేయండి

-జూమ్ సమావేశంలో పార్టీశ్రేణులకు డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 08

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్) పై అప్రమత్తంగా ఉంటూ లోపాలను గుర్తించి సరిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్ఏలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ లో అర్హుడి ఒక్క ఓటు కూడా తొలగింపునకు గురి కాకూడదని, అలాగే అనర్హుడి పేరు కూడా చేరకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.బీఎల్ఏలతో కలిసి ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. పేర్లలో అక్షర దోషాలు, వయసు, చిరునామా, ఫోటో తప్పులు, డూప్లికేట్ ఎంట్రీలు, మృతుల పేర్లు, షిఫ్ట్ అయిన వారి పేర్లు వంటి సాంకేతిక లోపాలను వెంటనే గుర్తించి ఫారం-6,7,8 ద్వారా సరిచేయాలన్నారు, కొత్తగా పేర్ల నమోదుకు ప్రత్యేకంగా కృషి చేయాలని డాక్టర్ కవ్వంపల్లి పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అర్హుల పేర్లను తొలగించే కుట్రలను భగ్నం చేయాలన్నారు.ఇది కేవలం ఓటరు జాబితా కాదు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పునాది అని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. అందరం సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ జూమ్ సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గ బీఎల్ఏల కోఆర్డినేటర్ బండారి రమేశ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సునిల్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ కీలక కమిటీల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లికి చోటు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 08

తెలంగాణ శాసనసభకు సంబంధించిన పలు కీలక కమిటీల్లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు స్థానం లభించింది. శాసనసభ స్పీకర్ ఆదేశాల మేరకు వివిధ కమిటీలను తాజాగా పునర్వ్యవస్థీకరించారు. ఇందులో భాగంగా డాక్టర్ కవ్వంపల్లిని మూడు ముఖ్యమైన కమిటీల్లో సభ్యునిగా నియమించారు. సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యునిగా...ప్రభుత్వం రూపొందించే నిబంధనలు, ఉప చట్టాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయా, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించే కీలకమైన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యునిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకమయ్యారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ సభ్యునిగా...ఎస్సీ వర్గాల సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం, సమస్యలపై అధ్యయనం చేసి శాసనసభకు నివేదిక ఇచ్చే బాధ్యత కలిగిన షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ సభ్యునిగా డాక్టర్ కవ్వంపల్లికి అవకాశం కల్పించారు. ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్ గా డాక్టర్ సత్యనారాయణ పని చేస్తున్న అనుభవం శాసనసభ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీకి మరింత బలం చేకూరే అవకాశం ఉంది.ద్వేషపూరిత ప్రసంగాలు, ద్వేష నేరాల నిరోధక బిల్లు--2026 సెలెక్ట్ కమిటీ సభ్యునిగా...రాష్ట్రంలో పెరుగుతున్న ద్వేషపూరిత ప్రసంగాలను, సామాజిక, సామరస్యానికి భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు తీసుకొస్తున్న బిల్లులపై లోతైన అధ్యయనం చేసి సూచనలు ఇవ్వడానికి ఏర్పాటైన సెలెక్ట్ కమిటీలో కూడా డాక్టర్ కవ్వంపల్లికి చోటు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తనపై నమ్మకంతో కమిటీల్లో స్థానం కల్పించారంటూ కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము కాకుండా ఈ మూడు కమిటీల బాధ్యతలను నిజాయితీగా, చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ సంక్షేమ కమిటీ ద్వారా మానకొండూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను" అని అన్నారు.కవ్వంపల్లికి ఆయా కమిటీల్లో చోటు దక్కడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కరివిరాలలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, జూలై 08(మీడియా టుడే)-: ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు తన స్వగ్రామమైన కరివిరాల గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్నియుమరేషన్ (జుఅబఎవతీఖ్అశీఅ) ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఎన్నియు మరేషన్ ఫారాన్ని పూరించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (SIRతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహించబడుతోంది.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 13 సార్లు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతం 14వ సారి చేపడుతున్నారు.ఈ ప్రక్రియ ద్వారా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ఓటర్లను చేర్చడం, అనర్హులను తొలగించడం, అవసరమైన మార్పులు, చేర్పులు చేయడం ద్వారా ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తుంది.అర్హులైన ప్రతి ఒక్కరూ ఎలాంటి సందేహాలు లేకుండా నిర్ణీత గడువులోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.అందువల్ల ప్రతి ఓటరు తప్పనిసరిగా (SIR కార్యక్రమంలో పాల్గొని ఎన్యుమరేషన్ ఫారం నింపేలా, బూత్ ఏజెంట్లు చొరవ తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించి ఈ ప్రక్రియను విజయ

ప్రగతి కోసం సమగ్ర ప్రణాళికలు

అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాదు జులై 8 (మీడియా టుడే ప్రతినిధి): గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై సర్పంచ్ లు, గ్రామ సచివాలయ కార్యదర్శులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలు, పన్ను వసూళ్లు, తడి, పొడి చెత్త, హానికారక, సానిటేషన్ వ్యర్థాల సేకరణ, వీబీ జీ రాంజీ అమలు తీరు, మౌలిక వసతులు, సదుపాయాల కల్పన, వాటర్ షెడ్ కార్యక్రమాల అమలు, లింకు రోడ్లు, సీ.సీ రోడ్ల నిర్మాణాలు, వీధి దీపాల నిర్వహణ, నిధుల వినియోగం, వన మహోత్సవం, తాగు నీటి సరఫరా పర్యవేక్షణ, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ సంస్థల నిర్వహణ తీరుతెన్నుల పరిశీలన, పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులు పరస్పర సమన్వయంతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలని, తద్వారా సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని సూచించారు. ఏ గ్రామానికి ఏం అవసరం ఉంది అన్న వివరాలను ప్రభుత్వం తెలుసుకునేందుకు, తద్వారా అవసరమైన నిధులు, తగిన వనరులను సమకూర్చేందుకు గ్రామ పంచాయతీల సమగ్ర ప్రణాళిక దోహదపడుతుందని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తిస్తూ, 2026 -- 2029 కాల పరిమితితో కూడిన మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని అన్నారు. అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని హితవు పలికారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా ముందుకు వెళ్తే పల్లెలన్ని సంపూర్ణ ప్రగతితో వికసిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, సర్పంచ్ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ సమగ్ర సర్వే పై సమీక్ష సమావేశం

డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులతో సమావేశం

నిజామాబాదు జులై 08 (మీడియా టుడే ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్మూర్ ,బోధన్, బాల్కొండ ,నిజామాబాద్ రూరల్ ,బాన్సువాడ నియోజకవర్గల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ప్రత్యేక ఓటర్ సమగ్ర సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిసిసి కార్యవర్గంలోని ఉపాధ్యక్షులకు,ప్రధాన కార్యదర్శులకు,కార్యదర్శులకు వివిధ మండలాలలో (SIR)సర్ ప్రక్రియ కొరకు బాధ్యులుగా నియమించారు.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వే కొనసాగుతున్న సందర్భంగా ప్రతి మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ తమ మండలాలలో సర్వే ప్రక్రియ 100% సక్రమంగా జరిగే విధంగా చూడాలని,ఏ ఒక్క ఓటు కూడా పోకుండా అందరూ ఎన్నిమరేషన్ ఫామ్‌లు నింపే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి బూత్ లో ప్రజలకు ఎన్యూమరేషన్ ఫామ్ లో నింపడంలో బిఎల్ఎ సహాయ పడాలని, ఇబ్బందులు ఉన్న దగ్గర పార్టీ నుంచి ఒకరిని బిఎల్ఓ కు ఇచ్చి ఫారంలు నింపే విధంగా చూడాలని,ఈనెల 25వ తేదీ వరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సర్వే ప్రక్రియలో చిత్తశుద్ధితో పాల్గొనాలని అన్నారు. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా సర్వే పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను గ్రామాలలో సమావేశాలు నిర్వహిస్తూ నియమించాలని,సీనియర్ నాయకులను జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులను సమన్వయ పరుచుకొని మండల కమిటీలను నియమించాలని వెంటనే ఈ కార్యక్రమాలు చేయాలని నగేష్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లు త్వరగాకుండా చూసే బాధ్యత పూర్తిగా మండల అధ్యక్షులు పైనే ఉంది అని ఆయన

అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా కోశాధికారి భక్తవస్తలం,డిసిసి ఉపాధ్యక్షులు తారా చాంద్,రత్నాకర్ గౌడ్, గోపి,రజిత యాదవ్,పాషా, అమృతాపూర్ గంగాధర్, బాలరాజు, చట్ల నరేష్, ముస్కు వెంకట రామ్ రెడీ,మేక వీర్రాజు,వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

భువనగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమ్మిడి నర్సింహారెడ్డికి ఎమ్మెల్యే కుంభం ఘన నివాళి

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 8 :యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని స్వర్గీయ కొమ్మిడి నర్సింహారెడ్డి స్వగృహానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేరుకుని,మాజీ మంత్రి జానారెడ్డితో కలిసి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .అనంతరం స్వర్గీయ కొమ్మిడి నర్సింహారెడ్డి అంతిమయాత్రలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని,పాడె మోసి మాజీ ఎమ్మెల్యేకు తుది వీడ్కోలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాల మధ్య వారి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ కొమ్మిడి నర్సింహారెడ్డి ప్రజలకు నీతి,నిజాయితీ, నిబద్ధతతో సేవలందించిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజాసేవనే పరమావధిగా భావించి,ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు.భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి,గ్రామీణ ప్రాంతాల పురోగతికి, రైతులు,పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు,నిబద్ధత, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచిన నాయకుడిగా స్వర్గీయ కొమ్మిడి నర్సింహారెడ్డి భావితరాలకు ఆదర్శప్రాయులని తెలిపారు.తెలంగాణ తొలి దశ ఉద్యమంలో స్వర్గీయ కొమ్మిడి నర్సింహారెడ్డి కీలక పాత్ర పోషించి,ప్రత్యేక తెలంగాణ సాధన కోసం విశేషంగా కృషి చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అలాగే పేదల సంక్షేమమే లక్ష్యంగా భూదానం చేసిన గొప్ప దాతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిజానారెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి,భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

"రండి... మన హక్కులను కాపాడుకుందాం!"

చేప పిల్లల పంపిణీ, కాంట్రాక్టుల పేరుతో జరుగుతున్న

అవినీతిపై ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జూలై 18న మత్స్య శాఖ హెడ్ ఆఫీస్ ముట్టడి

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 08: తెలంగాణ రాష్ట్రంలో చేప పిల్లల పంపిణీ, చేప పిల్లల కాంట్రాక్టుల పేరుతో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, దోపిడీకి నిరసనగా ముదిరాజ్ చైతన్య వేదిక -- తెలంగాణ ఆధ్వర్యంలో "హలో ముదిరాజ్ -- ఛలో మత్స్య శాఖ ముట్టడి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం 2026 జూలై 18వ తేదీ (శనివారం) ఉదయం 11:00 గంటలకు హైదరాబాద్‌లోని మత్స్య శాఖ హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలోని సంప్రదాయ మత్స్యకారుల హక్కులను కాలరాస్తూ, చేప పిల్లల పంపిణీ, కాంట్రాక్టుల ప్రక్రియలో అవినీతి, మధ్యవర్తుల పెత్తనం, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే విధానాలను నిలిపివేసి, పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ చేపట్టాలని కోరారు.ఈ ముట్టడి కార్యక్రమానికి రాష్ట్రంలోని ముదిరాజ్, గంగపుత్ర, బెస్త, వడబలిజ, అగ్నికుల క్షత్రియ తదితర సంప్రదాయ మత్స్యకార సంఘాల నాయకులు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ చైతన్య వేదిక పిలుపునిచ్చింది.కార్యక్రమం వివరాలు: కార్యక్రమం: హలో ముదిరాజ్ -- ఛలో మత్స్య శాఖ ముట్టడి తేదీ: 18-07-2026 (శనివారం)లి సమయం: ఉదయం 11:00 గంటలకు వేదిక: మత్స్య శాఖ హెడ్ ఆఫీస్, హైదరాబాద్ ఆయోజకులు: ముదిరాజ్ చైతన్య వేదిక -- తెలంగాణ సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9963240519



జగన్నాథ రథయాత్రకు భక్తులు తరలిరండి

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ (మీడియా టుడే) జూలై 08. ఇస్కాన్ జగన్నాథ రథయాత్రకు భక్తులు భారీగా తరలిరావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఇస్కాన్ కంటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ..నగరంలోని కంటేశ్వర్ ఆలయం నుంచి ఈ నెల 24న రథయాత్ర ఇస్కాన్ సేవలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా

నిర్వహించే రథయాత్రలో ఇందూరు భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే.. పరిమితమైన విస్తరించాయని కొనియాడారు. నీలకంఠేశ్వరాలయం నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర నగరంలోని ప్రధాన వీధుల గుండా తిరిగి కంటేశ్వర్ లోని శ్రీరామ గార్డెన్‌కు చేరుకుంటుందన్నారు.ఇస్కాన్ కంటేశ్వర వ్యవస్థాపక అధ్యక్షుడు రామానంద రాయి గౌరదాస ప్రభు జి. నిత్య చాంద్ ప్రభుజి, బలరాం ప్రభు జి, బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, సీనియర్ నాయకులు స్వామి యాదవ్,రఘుపతి గౌడ్,రోహిత్ ప్రబుజీ, సునీల్ ప్రభు,జి. భార్గవ్,ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాల కమిటీ సభ్యుడిగా ఎంపికైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సత్కరించిన పంగ మహేందర్ రెడ్డి

- పూలగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన సన్మానం

- ఉప్పల్‌కు గౌరవకారణమని వ్యాఖ్య - శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్, జూలై 8 (మీడియా టుడే ప్రతినిధి): తెలంగాణ శాసనసభ సౌకర్యాల కమిటీ సభ్యుడిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపికైన సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పంగ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బండారి లక్ష్మారెడ్డికి లభించిన ఈ బాధ్యత ఉప్పల్ నియోజకవర్గానికి గౌరవకారణమని అన్నారు. కమిటీ సభ్యుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు .అనంతరం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తిరెడ్డి, సామిల్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

ఓటర్ల ఎన్యూమరేషన్ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలి: -సిపిఎం

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 8: రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ "సర్"ఎన్యూమరేషన్ గడువును మరో నెలరోజుల పాటు పొడిగించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు.బుధవారం రోజున మోత్కూర్ తహీశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బిఎల్ఎ ల సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు ప్రారంభమైనందున ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం లేదని,ప్రస్తుతం ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ 2002లో తమ పేరు ఉందా లేదా అనే విషయంపై చాల మందికి స్పష్టత లేదని,24 సంవత్సరాల క్రితం తమ ఓటరు సంఖ్య, ఓటరు గుర్తింపు కార్డు సీరియల్ నెంబర్, పోలింగ్ స్టేషన్ వివరాలు తెలియక ప్రజలు అయోమయానికి గురివుతున్నారని అన్నారు. ప్రధానంగా బి ఎల్ ఓలు ఇంటింటికి వెళ్లి 2002 ఓటర్ జాబితాలో పేరువుందా లేదా అనే విషయాన్ని ఓటర్లకు వివరించకుండా కేవలం ఫారాలు ఇచ్చి వెళ్తున్నారని, అవగాహన లేని ప్రజలు ఆ ఫారాలను ఎలా నింపాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలంతా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా గ్రామ స్థాయిలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అపోహలను తొలగించి" సర్ " ప్రక్రియ సరళతరం చెయ్యాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఎన్యూమరేషన్ గడువును ఎన్నికల కమిషన్ మరో నెలరోజుల పాటు అంటే ఆగస్టు 30 వరకు పొడిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, గుండు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 8 బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులకు భూ భారతి చట్టంపై శిక్షణ మరియు అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..భూ రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ,మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి , అవగాహన కల్గి ఉండాలని తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి వివరించారు. పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా , ఇతర దృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.మ్యాప్ లు ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని ,ప్రాథమిక సమాచారం ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా సందర్శించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. .రేవన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు. అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.రెవిన్యూ సెక్షన్లపై పూర్తి పట్టుండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రెవిన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు.గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటువంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు.చట్టాలను ఉపయోగించే సందర్భంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ట్రైనర్ భూమి సునీల్ భూ భారతి చట్టంలో గురించి వివరించారు.తహశీల్దార్లు, ఆర్ ఐ లు, సర్వేయర్లు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌ల్యాండ్ సర్వే ఎ,డి కిషన్‌ఆర్డీవోలు రమాదేవి, రామకృష్ణ , బవయ్య, , ట్రైనీ ఆర్డీవో మహమ్మద్ అహ్మద్ , తహశీల్దార్లు, ఆర్ ఐ లు , సర్వేయర్లు,సంబంధిత అధికారులు,, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఏఐటీయూసీ ధర్నా

నిజామాబాద్ (మీడియా టుడే) జూలై 08
ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.వి మయ్య మాట్లాడుతూ... శానిటేషన్, సెక్యూరిటీ,పేషంట్ కేర్ సిబ్బంది వేతన సవరణ ఒప్పందం ముగిసి ఏడాది దాటినా,ఇప్పటికీ వేతనాలు పెంచకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, వెంటనే కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులపై పనిభారం రోజురోజుకూ పెరుగుతున్నందున సిబ్బంది సంఖ్యను పెంచాలని,పీఆర్సీ ప్రకటించి కనీస వేతనాలు అనులు చేయాలని కోరారు. అలాగే, సంవత్సరానికి 23 జాతీయ,పండుగ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 9న కోటలోని డీఎంఈ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉంటుందని, అప్పటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే దశలవారీగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి భాగ్యలక్ష్మి నాయకులు కవిత, స్వరూప,భారతి, కవిత,వెంకటేష్ తో పాటు అధిక సంఖ్యలో శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ జయప్రదం చెయ్యండి

-ఏఐఎస్ఎఫ్ - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం కళ్యాణ్

-ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 8:
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సమావేశం జరిగినది.ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం కళ్యాణ్,మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి సంయుక్తంగా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10 న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బంద్ జయప్రదం చేయాలని ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యపాధ్యాయులు ప్రొఫెసర్స్ ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యాలు సహకారించాలని అని అన్నారు .డిమాండ్స్పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్మెంట్ విడుదల చేయాలి,గురుకులాల్లకు సొంత భవనాలు నిర్మించాలి.ఎంఈవో,డీ ఈ ఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల విద్యను కాపాడాలి,ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ మరియు సాంఘిక మరియు సంక్షేమ హాస్టల్లో దుస్తుల పంపిణీ కాస్మోటిస్ అందించాలి.ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలి.పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి.10 న జరగబోయే వామపక్ష విద్యార్థి సంఘాల బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు

సింగారపు సందీప్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు నరసింహ చారి,కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

కూల్చారం పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా కొనసాగించాలి - సీసీ కెమెరాల ఏర్పాటు, బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలి.

మెదక్ జిల్లా ఎస్పీ, డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా మీడియా టుడే జులై 8
బుధవారం కూల్చారం పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి, పోలీసు సిబ్బంది కిట్‌ను పరిశీలించారు. కిట్ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మహిళా కానిస్టేబుల్ శ్రీలేఖను రివార్డుతో అభినందించారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఎఫ్ఐఆర్‌ల నమోదు, స్టేషన్ డైరీలు, రౌడీ, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య నమోదు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సూచించారు. వ్యాపార సంస్థలు, దుకాణాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని చెప్పారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణతో పాటు సిబ్బంది వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఎస్ఐ అహ్మద్ మొహినొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే డబ్లింగ్ పనులకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ - ఢిల్లీ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (జులై 08)
రైల్వే డబ్లింగ్ పనులకు జిల్లా పరిధిలో కావాల్సిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్, రైల్వే లైన్ పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై బుధవారం ఢిల్లీ నుంచి ఉన్నతాధికారులు సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొనగా జోగులాంబ గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ నుంచి డోన్ వరకు చేపడుతున్న డబ్లింగ్ రైల్వే లైన్ పనులకు జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో 104 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే సంబంధిత రైతుల నుంచి భూసేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున త్వరలోనే అవార్డు పూర్తి చేయాలన్నారు. అవార్డు పూర్తికాగానే రైల్వే అధికారులకు ఈ భూమిని అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగాకలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో భూసేకరణ

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన తర్వాత 5వేల రూ,ల పింఛన్ ఇవ్వాలి.

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్.

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 8):
నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో బిజినపల్లి భవన నిర్మాణ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న పాగా శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం నిర్వహించినసమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హలో కార్మిక, చలో తాడూర్, ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల కుటుంబాలకు ఆదుకోని, కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు, కార్మిక కుటుంబాల పిల్లలకు ఉచితవిద్య ,వైద్యం,కార్మికునికి 50 సం,, నిండిన తర్వాత 5000 పింఛన్లు ఇవ్వాలని, కార్మికుడు సహజ మరణం చెందితే 2, లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలని, మ్యారేజ్ గిఫ్ట్ కింద 30 వేలు ఇస్తున్నారని, దీనిని లక్ష రూపాయలు పెంచాలని, కార్మికులకు డెలివరీ కాన్పుకు 30 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలు పెంచాలని,కార్మికులకు కూలి రేట్లు పెంచాలి, ప్రతి మండల కేంద్రంలో లేబర్ అడ్డాలను ఏర్పాటు చేయాలని, కార్మికులకు సబ్సిడీ కింద మోటార్ సైకిల్ ఇవ్వాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు కార్మికుల పిల్లలకు చదువులు ఉద్యోగాలు అందే విధంగా చూడాలని అన్నారు, భవన నిర్మాణ కార్మికులు లేనిది కూలి కానుంచి ప్రధానమంత్రి వరకు ఇల్లు నిర్మించాలంటే భవనిర్మాణ కార్మికులు చాలా అవసరం అందుకని భవన నిర్మాణ కార్మికులను చిన్నచూపు చూడొద్దని, మేస్త్రీలు కార్మికులు లేనిది పల్లెలు, పట్టణాలు, బహుళ అంతస్తులు నిర్మించాలంటే మేస్త్రి కార్మికులను సమాజంలో చిన్న చూపు చూడొద్దని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అనుబంధం ఏఐటీయూసీ, బిజినపల్లి మండల అధ్యక్షులు, డి,లక్ష్మయ్య, కార్యదర్శి, వెంకట్ రాములు, సహాయ కార్యదర్శి, నాగయ్య, మండల నాయకులు ఎండి రఫిక్, లక్ష్మణ్, బంగారయ్య, వెంకటయ్య, మల్లేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు,

కళామందిర్ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవ ఘనంగా వేడుకలు

నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

నిజామాబాదు జులై 8 (మీడియా టుడే ప్రతినిధి):
హైదరాబాద్‌లోని ప్రధాన్ కన్వెన్షన్ సెంటర్‌లో కళామందిర్ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ మాజీఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరై నిర్వాహకులను అభినందించారు.ఈ వేడుకలకు అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు,గంటా శ్రీనివాసరావు,మాజీ ఎంపీ మరియు సీనియర్ నటుడు మురళీ మోహన్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్,పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న పలువురు సేవామూర్తులను కళామందిర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గణేష్ బిగాల కళామందిర్ ఫౌండేషన్ సమాజ సేవకు చేస్తున్న కృషిని అభినందిస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో స్ఫూర్తిని నింపుతున్న సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

సోనియాగాంధీ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

మీడియా టుడే అచ్చంపేట (జూలై 8):

ఖరీఫ్ సీజన్ రైతూ బంధు నిధులు విడుదల చేసిన సందర్భంగా ఏమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గం లోని అన్నీ మండల కేంద్రల లో సోనియా గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాలభి షేకం చేశారు. ఈ కార్య క్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామ నాదం, అంతటి మల్లేశ్, బుచ్చి రాములు, ఖాదర్, గౌరి శంకర్, రఘు రాం,ఎస్సి సేల్ తాలూకా అధ్యక్షులు చింతల రాజ్ గోపాల్, హరిచ్చంద్ర, మైబెల్లి, సుశిల, కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (జూలై 8)
తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమైక్య(ంహ+న+ణజఖీ) చైర్ పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతు రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ,విద్యా ప్రోత్సాహం,సామాజిక న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజలనే తన కుటుంబంగా భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజా నాయకుడిగా ఆయనను కొనియాడారు, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం,మానవతా దృక్పథం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ ఉప అధ్యక్షులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సోనియా గాంధీ మరియు రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 8):
ఖరీఫ్ సీజన్ కు గాను ఎకరాకు రూ,, 6000 చొప్పున రైతు భరోసా నిధులను మరియు ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న రకాల వారి ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమచేసిన సందర్భంగా బల్మూర్ మండల కేంద్రం లో శ్రీమతి సోనియా గాంధీ మరియు రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లమల్ల రాంప్రసాద్ మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి , డీసీసీ కార్యదర్శి ఖదీర్, సీనియర్ నాయకులు కాశన్న యాదవ్, శ్రీనివాసులు, వెంకటయ్య, బలరాం, వివిధ సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు,మండల నాయకులు, యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహానికి పూలమాలలు

బాలాపూర్ (మండల్ మీడియాటుడే రిపోర్టర్) జూలై 08 న్యూస్,
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి గారి జయంతి సందర్భంగా ఈ రోజు ఆల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి తర్వాత స్కూల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు.

పిఆర్‌టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం

మీడియా టుడే అచ్చంపేట (జూలై 8):

తెలంగాణ పిఆర్టియు అచ్చంపేట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ ఇనోల్ పాఠశాల యందు పి ఆర్ టి ఓ టి ఎస్ మాజీ అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో వచ్చిన ప్రజాప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఆమె ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన డి ఏ, పి ఆర్ సి, వెంటనే ప్రకటించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించవలసిన పెన్షన్లు బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల జడ్పీ, జిపిఎఫ్, పార్ట్ ఫైనల్ అమౌంట్, మెడికల్ బిల్స్ ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంతటి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి తుకారాం, అచ్చంపేట మండల అధ్యక్షులు పూర్ణ స్వామి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, జిహెచ్ఎం బాలస్వామి, ఉపాధ్యాయులు, నాగరాజు, అలివేల, సూర్యనారాయణ, పాల్గొన్నారు.

ప్రతి బుధవారం వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మోసిన్

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 8 :

ఆర్మూర్ పట్టణంలో ప్రతి బుధవారం ఎంజే హాస్పిటల్‌లో నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన నరాల వైద్య నిపుణులు డాక్టర్ మోసిన్ సేవలు ఆర్మూర్ పట్టణ ప్రజలకు అందుబాటులో ప్రముఖ వైద్య సంస్థ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం ఆర్మూర్‌లోని ఎంజే హాస్పిటల్ లో ప్రముఖ నరాల వైద్య నిపుణులు డాక్టర్ మోసిన్ అందుబాటులో ఉంటారని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. మెదడు, వెన్నుపాము మరియు నరాలకు సంబంధించిన వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులు డాక్టర్ మోసిన్‌ను సంప్రదించి నిపుణుల వైద్య సలహాలు, అవసరమైన చికిత్స పొందవచ్చు తలనొప్పి, మైగ్రేన్, పక్షవాతం, మూర్ఛ, నరాల బలహీనత, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, జ్ఞాపకశక్తి సమస్యలు వంటి నరాల సంబంధిత సమస్యలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులు ప్రతి బుధవారం ఉదయం11నుండి 2 గంటల మధ్య ఆర్మూర్‌లోని ఎంజే హాస్పిటల్‌ను సందర్శించి డాక్టర్ మోసిన్ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె హాస్పిటల్ అధినేత డాక్టర్ మధుశేఖర్ సీనియర్ జనరల్ అండ్ లాప్రోస్కోపీ సర్జన్, డాక్టర్ మోసిన్ పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

8/07/2026. అశ్వారావుపేట రావుపేట
నియోజకవర్గం ప్రతినిధి మధు

అశ్వరావుపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానేత, ఓటమి ఎరుగని నాయకుడు, రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికిన దివంగత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా అశ్వరావుపేటలో ఆయన విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ, వైఎస్సార్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల యూత్ నాయకులు జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నంద్రు రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు కాసాని పద్మశేఖర్, తాడేపల్లి రవి, కోల లక్ష్మీనారాయణ, సురానేని ఫణి , వేల్పుల సత్యనారాయణ, పైడి శ్రీనివాసరావు,వార్డ్ కౌన్సిలర్లు దండాబత్తుల ఆదిలక్ష్మి, కొట్టే నాగసునీతతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన

ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం జులై08(మీడియా టుడే)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బుధవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి, కర్లపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సందర్శించి, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, బీఎల్‌వో యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో సేకరించి, బీఎల్‌వో యాప్‌లో త్వరితగతిన నమోదు పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నితీష్, సంబంధిత ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 10న జులై విద్యాసంస్థల బంద్

అచ్చంపేట తాలూకా కన్వీనర్ చరణ్

మీడియా టుడే అచ్చంపేట (జూలై 8):

విద్యా రంగ సమస్యలు పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బంద్ ను విజయవంతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అచ్చంపేట తాలూకా కన్వీనర్ చరణ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పట్టణంలో చైతన్య మరియు ప్రగతి కళాశాల ఆవరణంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉన్న ఎంఈఓ, డీఈవో, పోస్టులను తక్షణమే భర్త చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపుని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టల్లో కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, గ్రౌండ్, ఇతర వసతులు కల్పించాలని, మరియు అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు తక్షణమే నూతన భవనాలు నిర్మించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ మరియు లెక్చర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలైన ఎస్ టి, బి సి, మైనార్టీ,వర్గ విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత 25 శాతం సీట్లు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా పేద విద్యార్థులకు ఎక్కడ నాణ్యతమైన విద్య అందుతుందని వారు ఆరోపించారు.ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలకు నూతనా భవనాలు నిర్మించి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలో చదువును కొనసాగిస్తున్న పేద విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరారు. కళాశాలలో ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యజమాన్యం విద్యార్థులను వేధిస్తున్నారని గుర్తు చేశారు. పేద విద్యార్థుల మీద తల్లి ప్రేమ చూపించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించి విద్య అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. విద్య అభివృద్ధి చేయకుండా ప్రగతిని సాధించలేము అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, చందర్, చరణ్, గోపాల్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

జూపల్లి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు- సేవా కార్యక్రమాలతో ప్రత్యేక ఆకర్షణ

- భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

8/07/20626. అశ్వారావుపేట
నియోజకవర్గం పతినిధి మధు.

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పట్టణమంతా జన్మదిన శుభాకాంక్షల ఫ్లెక్సీలతో సందడి నెలకొంది. జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జన్మదిన వేడుకల సందర్భంగా పాలు, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాంటి ప్రజానాయకుడి జన్మదినాన్ని కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్

సుంకవల్లి వీరభద్రం, యువ నాయకులు జూపల్లి ప్రమోద్, బండి చెన్నారెడ్డి, తాడేపల్లి రవి, హరిబాబు, ఫణి, శ్రీను, అల్లాడి రామారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు తద?

సువిద్య హైస్కూల్లో మాక్ ఎలక్షన్

జగిత్యాల మీడియా టుడే- జూలై 8

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత విలువైనదో చిన్నప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థుల కొరకు మండలి ఎన్నికల పేరుతో మాక్ ఎలక్షన్ నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని, అవగాహనను విద్యార్థుల్లో కల్పించేందుకు చేసింది..జగిత్యాల పట్టణంలోని రాంబజార్‌లో ఉన్న సువిద్య స్మార్ట్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను మాక్ ఎలక్షన్ రూపంలో నిర్వహించారు. స్కూల్ లీడర్, ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ, డిసిప్లిన్ కమాండర్ వంటి వివిధ పదవులకు విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేశారు.ఎన్నికల ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహిస్తూ బ్యాలెట్ ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడం, అభ్యర్థిని ఎన్నుకోవడం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువ వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా భావితరాలకు బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ఓటర్లుగా ఎదగాలనే చైతన్యం పెంపొందించడం పాఠశాల ప్రధాన ఉద్దేశమని యాజమాన్యం తెలిపింది. ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగేలా ఈ మాక్ ఎలక్షన్ ఉపయోగపడిందన్నారు.“విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రజాస్వామ్య విలువలను తెలుసుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ మాక్ ఎన్నికలను నిర్వహించాం. ప్రతి ఓటు విలువైనదనే సందేశాన్ని వారికి అందించడమే మా లక్ష్యం.”

ఈవీఎం గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా జూలై08(మీడియా టుడే)

ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు నెలవారి తనిఖీ నిర్వహించారు.బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు.గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఈ

కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్



ములుగు జిల్లా జులై08(మీడియా టుడే)

రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సేవను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందస్తుగా యూరియా బస్తాలను బుక్ చేసుకోవాలని,ఇప్పటికే పలువురు రైతులు ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకుంటున్నారని తెలిపారు. యాప్ ద్వారా బుకింగ్ చేసే విధానం తెలియని రైతులు తమ సమీప మీసేవ కేంద్రాన్ని సందర్శించి సులభంగా యూరియా బస్తాలను బుక్ చేసుకోవచ్చన్నారు.యూరియా బుకింగ్ కోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ ప్రతితో పాటు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వివరాలను మీసేవ కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. వివరాలను నమోదు చేసిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించిన మేరకు యూరియా బస్తాలను బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని, బుకింగ్ పూర్తయ్యాక యూరియా బుకింగ్ ఐడీతో కూడిన రసీదును రైతులకు అందజేస్తారని పేర్కొన్నారు.పోడు పట్టాలు కలిగిన రైతులు కూడా ఈ సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సేవల అమలుపై జిల్లా వ్యాప్తంగా మీసేవ కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు చెప్పారు.ప్రభుత్వం ఈ సేవకు రూ.10 సేవా రుసుము నిర్ణయించినందున రైతులు నిర్ణీత రుసుము చెల్లించి ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు.మొబైల్ నంబర్ మార్పు చేసుకోవాలనుకునే రైతులు, కౌలు రైతులు యూరియా బుకింగ్ చేసుకోవాలనుకుంటే సంబంధిత రైతు వేదికలోని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ను సంప్రదించి మొబైల్ నంబర్ మార్పు, కౌలు రైతుగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చన్నారు. అసలు పట్టాదారు అనుమతితో కౌలు రైతులు కూడా యూరియా బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు.డిజిటల్ సంతకం పూర్తికాని భూములు కలిగిన పట్టాదారు రైతులు కూడా తమ ఆధార్ నంబర్ ఆధారంగా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రజా భద్రతే పోలీసు లక్ష్యం

సేవల్లో నాణ్యత,చట్ట అమలులో రాజీ లేదు జిల్లా ఎస్పీ - సునిత రెడ్డి, ఐపీఎస్.,

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 8

వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఆకతాయిలు, అసాంఘిక శక్తులు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు విధులు నిర్వహణ, పోలీసు సేవల పట్ల పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేసిన ఎస్పీప్రజలకు మరింత నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.,లి వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి ఫిర్యాదుల స్వీకరణ, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల నమోదు, పరిష్కార విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల నిర్వహణ, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, సమస్యాత్మక వ్యక్తుల రికార్డులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత వైఖరిని పాటిస్తూ ఆధునిక పోలీసింగ్ విధానాలతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.తనిఖీ సందర్భంగా వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్‌కు పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు అందించే సేవల్లో మరింత నాణ్యత పెంపొందించడంతో పాటు, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది ప్రజలతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మక పోలీసింగ్‌ను అమలు చేయాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ అత్యున్నత బాధ్యత అని అన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం, భరోసా కల్పించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ రవాణా, గంజాయి, మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు, చోరీలు వంటి నేరాలపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. వీటికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఆకతాయిలు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు, ప్రజలు నిర్భయంగా సంచరించే వాతావరణం కల్పించేందుకు షీ టీమ్స్, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు, వదంతులు, ప్రజలను రెచ్చగొట్టే పోస్టులు లేదా చట్టవ్యవస్థకు భంగం కలిగించే సందేశాలు ప్రచారం చేసే వ్యక్తులను గుర్తించి, సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్యతా యుతంగా వినియోగించాలని, ఎలాంటి సమాచారం అయినా ధృవీకరించకుండా ఇతరులకు పంపవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ తనిఖీలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది

అర్హులైన ప్రతి నిరుపేదకు విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి ° రమేష్ రెడ్డి జూలై 8

పేదవాడికి అండగా ఉంటారని, పేదల అభ్యున్నతికి అంకిత భావంతో పాటు పడతారని రాష్ట్ర ప్రజలు నమ్మి ఈ ప్రభుత్వాన్ని బలపరిచిందని, ప్రజల నమ్మకాన్ని తల తాకట్టు పెట్టీ అయిన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, రాష్ట్రంలో గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మూడు లక్షల 50 వేల ఇండ్లు మొత్తంగా 8 లక్షల ఇండ్లు పేదలకు కట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో పేదలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా వారి ఖాతాలోనే డబ్బులు పడే విధంగా అమలు చేస్తున్నామని ఇది ఎంతో గొప్ప విషయమని తెలిపారు. హైదరాబాద్ నుంచి బటన్ నొక్కితే నేరుగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయని తెలిపారు. ఇంతకు ముందు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు మతి భ్రమించి మాట్లాడుతున్నాయని, గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీని గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున 9,300 కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఇక ఉద్యోగాల విషయానికొస్తే ఇప్పటికే 72,000 ఉద్యోగాలను భర్తీ చేశామని త్వరలోనే మరో 22 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు కుటుంబ సభ్యుడిగా ఉండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేఘా రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గానికి కేవలం ఇందిరమ్మ ఇండ్లకే రూ.275 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తికి రెండో విడతలో భాగంగా 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా వనపర్తి నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ భవనాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ భవనం సైతం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వీటి విషయంలో పేదలను ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి అప్లికేషన్ వెరిఫై చేసి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. సాదా బైనామ ఉండి పొజిషన్ లో ఉన్న రైతులకు రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే ఉన్న పథకాలను ఏమాత్రం తీసివేయకుండా వాటికి అదనంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అత్యంత పారదర్శకంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా తమ ఇండ్లను నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలు లబ్ధిదారులు తమకు నిర్దేశించిన పరిమితుల్లోనే ఇల్లు కట్టుకోవాలని, అప్పులు చేసి ఇండ్లు కట్టవద్దని సూచించారు. వనపర్తి నియోజకవర్గంతో పాటుగానే కొల్లాపూర్ నియోజక వర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పొంగులేటిని కోరారు. ప్రభుత్వంపై కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. అంతేకాకుండా రూ. 8.21 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. అప్పుల భారం ఎంత ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వేల కోట్ల రూపాయలు వెచ్చించి రైతు రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడం, వారి కలల్ని సాకారం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి బాలేనప్పటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. సుమారు రూ.60 వేల కోట్ల రూపాయలతో మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల పాలు చేసారని విమర్శించారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. గుడిసెల్లో నివసించే కుటుంబాలందరికీ శాశ్వత గృహం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో వనపర్తి నియోజకవర్గంకు 2 వేల ఇండ్లు మంజూరు చేయడం ఆనందకరమని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు గుడిసెల్లో నివసించే అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతేడాది వనపర్తి కి సీఎం వచ్చినప్పుడు వనపర్తి నియోజకవర్గలో రూ.1,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారని, ఇప్పటి వరకు రెండున్నర ఏళ్ళలో దాదాపు 2200 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా మరో 2000 ఇళ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా జిల్లాలోని 32 ఎస్టీ హ్యాబిటేషన్లకు ప్రతి హ్యాబిటేషన్ కు 20 ఇళ్ల చొప్పున మరో 640 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వనపర్తి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయా భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పెబ్బేరు రెవెన్యూ డివిజన్ కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వనపర్తి బైపాస్ రహదారి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు వనపర్తి లో ప్రెస్ క్లబ్ మంజూరు చేయాలని కోరారు. మర్రికుంటలో భూములు కోల్పోయిన రైతులకు ఎన్ ఓ సీ ఇప్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. వనపర్తి లో క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ స్కూల్, హాకీ టర్ఫ్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిన క్రీడల మంత్రికి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి కు ధన్యవాదములు తెలిపారు. టూరిజం శాఖ తరపున రూ. 12 కోట్లు, సంస్కృతిక శాఖ తరపున రూ. 1 కోటి వనపర్తి అభివృద్ధి కి కేటాయించినదుకు మంత్రి జూపల్లికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. వనపర్తి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంత్రికి కోరారు. అనంతరం మంత్రులు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్య నాయక్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

- ప్రజా సంక్షేమానికి మారుపేరు వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు

మణుగూరు,జూలై 8(మీడియా టుడే):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా మణుగూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్రం రవి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తెలుసుకుని సంక్షేమ పాలన అందించిన మహానేతగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమూరి రాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సారంపల్లి రాంరెడ్డి, బోనగిరి శివసైదులు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం పాషా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు పొడుతూరి రవి, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు జన్మదినవేడుకలు

రాపర్తి శరత్ క్యాంప్ ఆఫీస్ ఖమ్మం

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి,:

మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు పుట్టినరోజు వేడుకలు రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో శరత్ క్యాంప్ ఆఫీస్ నందు జరిగాయి..అన్ని రాజకీయ పార్టీల నేతలు, మున్నూరు కాపు పెద్దలు, బంధు మిత్రులు, పాత్రికేయులు పాల్గొన్నారు.డి సి సి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, దీపక్ చౌదరి, టి దయాకర్ రెడ్డి,శీలంశెట్టి వీరభద్రం, కనకం జనార్దన్, మడూరీ పూర్ణ చందర్ రావు, పగడాల మంజుల, కనిశెట్టి నర్సయ్య,స ముద్రాల శ్రీనివాసరావు, బచ్చు విజయ్, తాళ్లూరి హనుమంతరావు, ముత్యం ఉప్పలరావు, బైరిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్,తోట రమేశ్,మాటేటి కిరణ్, దుగ్గిదేవరవెంకట్ లాల్, కమతం రామక్రిష్ణ,పారా ఉదయ్, ఇమ్మడిశెట్టి సంపత్, పగడాల కిషోర్, తీగల విజయ్, వెంకట్ నాయుడు, పాలడుగు నాగేశ్వరావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, నాంపల్లి శంకరయ్య, ఏటుకూరి కోటేశ్వరరావు మరియు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొని అభినందలు తెలియచేశారు.

ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- బాలికలపై లైంగిక నేరాలకు కఠిన శిక్షలు తప్పవు

- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్

నిర్మల్ జూలై 08 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది.పోలీసుల వివరాల ప్రకారం, 2022లో కుబీర్ మండలం నిగ్వ గ్రామానికి చెందిన బనెల్లి విఠల్ అదే గ్రామానికి చెందిన 9 ఏళ్ల బాలికకు చాక్లెట్ల ఆశ చూపి అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కుబీర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు విచారణలో పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ జిల్లా ఉ సెషన్స్ కోర్టు--ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి నిందితుడిని దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. నిర్మల్ పోలీసులు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పటిష్ఠమైన సాక్ష్యాధారాలు సమర్పించి నిందితులకు కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేరస్తులను చట్టం ముందు నిలబెట్టి బాధితులకు న్యాయం చేయడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుదర్శన్ రెడ్డి, విచారణ అధికారులు సాయి కిరణ్, ఐపీఎస్, ఎస్సై షరీఫ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శ్రీనివాస్, లైజనింగ్ అధికారులు రమేష్ ఎస్సై ప్రభాకర్ హెచ్‌సీ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూలై08:

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేయాలనే ఆయన ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 8:

మండలకేంద్రంలోని అయ్యప్ప ఆలయ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గంగ సందీప్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ రెడ్డి, కోశాధికారిగా పద్మ నారాయణ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా జలంధర్, నారాయణ రెడ్డి, రంజిత

పిట్లంలో విషాదం.. గుండెపోటుతో సెక్యూరిటీ గార్డు మృతి

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 8:

మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పిట్లంకు చెందిన బొమ్మల ప్రభాకర్ (41) స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి ఎప్పటిలాగే విధుల్లో ఉన్న సమయంలో అర్ధరాత్రి ఆయనకు ఆకస్మికంగా తీవ్రమైన ఛాతినొప్పి వచ్చింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ప్రభాకర్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం బాన్సువాడ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే గుండెపోటుతో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రభాకర్ అకాల మరణం పట్ల స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకమండలి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఎంసీ సెక్రెటరీ శ్రీకాంత్ తదితరులు ప్రభాకర్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ కుటుంబానికి మార్కెట్ కమిటీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు.

పిట్లంలో బీజేపీ పట్టణ స్థాయి సమావేశం
SIR కార్యక్రమంపై అవగాహన

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 8:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పిట్లం శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో పట్టణ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పిట్లం మండలంలోని 42 బూత్‌లలో నియమించిన బీఎల్ఓ-2 ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లను గుర్తించి బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) సహకరించాలని సూచించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి బీఎల్ఓలకు అందజేయాలని, లేకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. సందేహాలు ఉన్నవారు బీఎల్ఓలు లేదా బీఎల్ఓ-2 ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో పిట్లం మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు రవిచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి రాజు, సీనియర్ నాయకులు అశోక్‌రాజ్, మోహన్‌రెడ్డి, మండల కార్యదర్శులు నాగిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే 42 బూత్ కమిటీల బీఎల్ఓ-2 ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

కంబాపూర్‌లో నూతన బోర్‌వెల్ పనులకు శ్రీకారం

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 8:

పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ కొబ్బరికాయ కొట్టి నూతన బోర్‌వెల్ ఏర్పాటు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే నూతన బోర్‌వెల్ ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. ఈ చర్యతో గ్రామ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందుతుందని పేర్కొన్నారు.నూతన బోర్ ఏర్పాటు పట్ల గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాధరావుపల్లి గ్రామ సర్పంచ్ రోడ్డ కృష్ణయ్య

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
సి. రమేష్ రెడ్డి జూలై 8

వనపర్తి జిల్లా పానగల్ మండలం మాదరావుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రొడ్డ కృష్ణయ్య ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో కరెంటు లైన్లను సరి చేస్తూ, వీధిలైట్లు వేయిస్తున్న సర్పంచ్, గ్రామ సర్పంచి రోడ్డ.కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషిగా చేస్తానని తెలిపినారు

నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సహకారం
జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్

మర్కుక్ జులై 8 మీడియా టుడే

మర్కుక్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం గ్రామాల అభివృద్ధి కేవలం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్, అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం మర్కుక్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలు కొనసాగుతున్నాయి.బుధవారం ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు రాచర్ల మహాలక్ష్మి రాచర్ల పూర్ణిమ ఇళ్ళు నిర్మాణానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ జితేందర్ రెడ్డి నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సహకారం అవుతుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో జూలై 10న ఎక్స్‌పోర్ట్ ఆధారిత ఫిష్ మార్కెట్ శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం, జూలై 8(మీడియా టుడే):

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో జూలై 10న ఎక్స్‌పోర్ట్ ఆధారిత ఫిష్ మార్కెట్‌కు శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా పరిషత్ ఇన్‌చార్జ్ దూస వెంకటేష్ ముదిరాజ్ పాల్గొంటారు.ఫిషర్మెన్ సొసైటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాచారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి
పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం

భూపాలపల్లి/ మీడియా టుడే జూలై 8

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం మాటలు కాదు చేతలు చూపిస్తోందన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో రైతులకు సాగు పనుల్లో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావ దేవాన్, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, పథకాన్ని సమ్మయ్య, వెంకీ యాదవ్, ఒరము సమ్మన్న, మున్సిపల్ చైర్మన్ బుర్ర, వైస్ చైర్మన్ అంబాల శీను, పృద్వి, కురుమల శీను, టౌన్ ప్రెసిడెంట్ కడారి మాలతి, లక్ష్మి, ఎన్ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, అప్పన్ కిషన్, రామ్ చరణ్, ముంజల రవి, పరమేశ్వరి, కిషోర్, అఖిల్, రాజు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి రాజకీయ రంగు ఎందుకు
ప్రతిపక్ష గ్రామాలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్మెల్యేపై సర్పంచ్ ఆరోపణలు

వరంగల్ జిల్లా జూలై 8 (మీడియా టుడే ప్రతినిధి):

ఖానాపురం మండలంలోని ప్రతిపక్ష సర్పంచ్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ తీవ్ర విమర్శలు చేశారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకే నిధులు విడుదల చేసి, శంకుస్థాపనలు నిర్వహిస్తుండగా, ప్రతిపక్ష గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.బుధవారం ఖానాపురం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను కేవలం ఖానాపురం గ్రామ సమస్యల గురించే కాకుండా మండలంలోని అన్ని ప్రతిపక్ష గ్రామాల అభివృద్ధి కోసం ప్రశ్నిస్తున్నానని తెలిపారు. అభివృద్ధి అనేది రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన అంశమని, ప్రజల ఓట్ల ఆధారంగా గ్రామాలను విభజించి నిధులు కేటాయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.గతంలో కూడా ఉపాధి హామీ పథకం కింద గ్రామాల అభివృద్ధికి కేటాయించిన మెటీరియల్ కాంపోనెంట్ నిధులను ఇతర గ్రామాలకు మళ్లించారని ఆరోపించారు. అప్పట్లో అధికారులు ఇచ్చిన హామీ మేరకు సహనం పాటించామని, అయితే మళ్లీ అదే పరిస్థితి పునరావృతమైతే ఇక మౌనంగా ఉండబోమని హెచ్చరించారు .గ్రామాలకు నిధుల కేటాయింపులో నియోజకవర్గాన్ని యూనిట్‌గా కాకుండా ప్రతి గ్రామాన్ని ప్రత్యేక యూనిట్‌గా పరిగణించి, జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయని గ్రామాలకు అభివృద్ధి నిధులు నిలిపివేయడం సరైన విధానం కాదని, ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తర్వాత అన్ని గ్రామాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. సర్పంచ్ ఏ పార్టీకి చెందిన వారైనా, గ్రామ ప్రజల అవసరాలు మాత్రం ఒకటేనని చెప్పారు .మం డలంలోని అన్ని గ్రామాలకు జనాభా ప్రాతిపదికన అభివృద్ధి నిధులు వెంటనే విడుదల చేయా లని, లేనిపక్షంలో ప్రజలను కలుపుకుని ప్రజాస్వామ బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దాసరి రమేష్ హెచ్చరించారు. పార్టీలు కాదు, ప్రజల సంక్షేమమే ప్రజాప్రతినిధుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు, మున్సిపల్ చైర్పర్సన్
-అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న చైర్పర్సన్ దంపతులు

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 8 :

ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, మానవత్వాన్ని పెంపొందిస్తాయని ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ గోనె లహరి రఘు అన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబిహాన్ ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చైర్పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని మున్సిపల్ చైర్పర్సన్ తెలిపారు. భారతీయ సంస్కృతిలో అన్నదానాన్ని మహాదానంగా భావిస్తారని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ద్వారా దైవానుగ్రహం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతి భక్తుడు అయ్యప్ప స్వామి బోధించిన క్రమశిక్షణ, సేవా తత్వం, సమానత్వ భావనను జీవితంలో ఆచరించాలని కోరారు. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు, దాతలకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, అయ్యప్ప స్వామి వారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నగేష్ శర్మ గురుస్వామి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పుట్టి మురళి, కార్యదర్శులు మీసాల రవి, ముఖ్య సలహాదారులు జనార్దన్ గౌడ్, దత్తు, పోల సుధాకర్, సిఎట్ అశోక్, స్వామి, శ్రీహరి, కౌటిక విజయ్, మీసాల రాజేశ్వర్, వంట నరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు బొగడ మీది సుమన్, బొప్పెన ప్రసాద్, బిజెపి నాయకులు నూతుల శ్రీనివాస్, కంచెట్టి గంగాధర్, ద్యాగ ఉదయ్, బాల్కొండ రాజు, పూల ప్రసాద్, నందు, గంగాధర్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి
భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు సత్యనారాయణ రావు

భూపాలపల్లి / మీడియా టుడే జూలై 8
జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి, రైతుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, 104 ఆరోగ్య సేవలు, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు, ఇందిరమ్మ గృహాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పావలా వడ్డీ పథకం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక భద్రతా పింఛన్లు, స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, వైఎస్సార్ ఆశయాలు కాంగ్రెస్ పార్టీకి స్ఫూర్తిదాయకమని, పేద ప్రజల సంక్షేమమే నిజమైన పాలన అనే విషయాన్ని ఆయన తన పాలనతో నిరూపించారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సంక్షేమ స్ఫూర్తితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావ దేవాన్, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, పథకాన్ని సమ్మయ్య, వెంకీ యాదవ్, ఒరము సమ్మన్న, మున్సిపల్ చైర్మన్ బుర్ర, వైస్ చైర్మన్ అంబాల శీను, పృద్వి, కురుమల శీను, టౌన్ ప్రెసిడెంట్ కడారి మాలతి, లక్ష్మి, ఎన్ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, అప్పన్ కిషన్, రామ్ చరణ్, ముంజల రవి, పరమేశ్వరి, కిషోర్, అఖిల్, రాజు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.ఈ ప్రెస్ నోట్‌లో వైఎస్సార్ చేపట్టిన "రచ్చబండ", "ఇందిరమ్మ బాట", "ఆరోగ్యశ్రీ విస్తరణ", "జలయజ్ఞం కింద ప్రధాన ప్రాజెక్టుల వివరాలు" కూడా జోడించి మరింత బలమైన మీడియా వెర్షన్‌గా తయారు చేయవచ్చు.

పిఎంజి ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి జులై 8:-

కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రగతి,పి.ఎం.జి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలపై బుధవారం భారత ప్రభుత్వ క్యాబినెట్ సెక్రటేరియట్ కార్యదర్శి కోఆర్డినేషన్ మనోజ్ గోవిల్ అధ్యక్షతన ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి పాల్గొన్నారు .సమావేశంలో రాష్ట్రంలో అమలవుతున్న నీటిపారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంపు కార్యాలయం తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశంపై ఆమె వివరాలు వెల్లడించారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను ఒక నెల రోజుల్లో పూర్తి చేసి, ప్రాజెక్టు పనులు వేగవంతంగా ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

తెలంగాణ యాసంగి బియ్యం సేకరణ కోటాను పెంచాలి: కేంద్ర మంత్రులను కోరిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూలై 8 : రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో జరిగిన వరి ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని, యాసంగి (రబీ) 2025--26 మార్కెటింగ్ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం సేకరించే బియ్యం కోటాను పెంచాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ?బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది వానాకాలం, యాసంగి సీజన్లలో కలిపి రికార్డు స్థాయిలో దాదాపు 152 ఎల్ఎమ్‌టీల వరి ఉత్పత్తి అయిందని తెలిపారు. అయితే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కేవలం 35 ఎల్ఎమ్‌టీల బియ్యం (దాదాపు 51.47 ఎల్ఎమ్‌టీల వరి) సేకరణకు మాత్రమే అనుమతించిందని, ఇది వాస్తవ దిగుబడి కంటే చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ?దీనివల్ల రాష్ట్రంలో నిల్వ స్థలాల కొరత, మిల్లింగ్ ఆలస్యం కావడం, రవాణా ఇబ్బందులు మరియు కార్మికుల సమస్యలు తలెత్తుతున్నాయని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆర్థిక, నిర్వహణ భారం పడుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ?గడిచిన దశాబ్ద కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కిసాన్ క్రెడిట్ కార్డ్స్, సాయిల్ హెల్త్ కార్డ్స్, డిజిటల్ అగ్రి స్టాక్ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశంలో రైతు సంక్షేమం ఎంతో బలోపేతమైందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అదే తరహాలో తెలంగాణ రైతుల ప్రయోజనాలను, వారి ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ఎఫ్‌సిఐ ద్వారా సేకరించే బియ్యం లక్ష్యాన్ని తక్షణమే పెంచాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని, కిషన్ రెడ్డి గారి సమక్షంలో కోరారు.?ఈ వినతిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని, రైతాంగానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని అంజిరెడ్డి తెలిపారు.

దుప్పి మాంసం కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

- 5 వేల జరిమానా విధించిన కొత్తగూడెం కోర్టు.. ఏడుగురికి విముక్తి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు ,జూలై 8(మీడియా టుడే): దుప్పి మాంసం అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులకు ఒక్కో సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5,000 చొప్పున జరిమానా విధిస్తూ కొత్తగూడెంలోని మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయిశ్రీ బుధవారం తీర్పు వెలువరించారు.కేసు వివరాలు..2021 జూలై 16 రాత్రి ములకలపల్లి మండలం చాపరాలపల్లి శివారు చెరువు వద్ద విధుల్లో ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జున్ రావు దుప్పి మాంసంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా మరికొందరు నిందితులు దుప్పి మాంసంతో పరారైనట్లు గుర్తించారు.ఈ ఘటనపై ఫారెస్ట్ శాఖ అధికారులు ఫిర్యాదు చేయగా, అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం తొమ్మిది మంది నిందితులపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా కోర్టు ఐదుగురు సాక్షులను పరిశీలించింది. విచారణ అనంతరం రామచంద్రపురానికి చెందిన నాగేశ్వరరావు,భూషయ్యలపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించిన న్యాయస్థానం, వారిద్దరికీ ఒక్కో సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5,000 చొప్పున జరిమానా విధించింది.అయితే మిగిలిన ఏడుగురు నిందితులపై అభియోగాలు రుజువు కాకపోవడంతో వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ కేసును కొట్టివేసింది.ఈ కేసులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనిల్ కుమార్ వాదనలు వినిపించగా, ఫారెస్ట్ శిక్షణాధికారి ముత్తయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పన దర్యాప్తు, విచారణలో సహకరించారు.

క్రైస్తవ మైనార్టీల పథకాలను సద్వినియోగం చేసుకోండి

కోదాడ, జూలై 08 (మీడియా టుడే)-: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన క్రైస్తవ మైనార్టీల ఆర్థిక సంస్థ నుండి ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కుట్టు మిషన్లు, ఆర్థిక సహాయం వ్యాపార ప్రారంభించడానికి , మరియు డ్రైవర్ సాధికారత కార్యక్రమం మరియు ఇతర పథకాలు అర్హులైన క్రైస్తవ సోదరీ సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తులు స్వీకరించడానికి ఈనెల 18 తారీఖున చివరి రోజు. కోదాడ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు కోదాడ మాజీ క్రిస్టియన్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటిపాక జానకి ఏసయ్య, ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య పాస్టర్ ప్రభుదాస్ పాస్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. 1.ఇందిరమ్మ మహిళా శక్తి పథకం (కుట్టు మిషన్లు). 2. ఆర్థిక సహాయ పథకం (చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడానికి రూ. 50,000). 3. డ్రైవర్ సాధికారత కార్యక్రమం (ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, పెట్రోల్ బైక్‌లు ఉ స్కూటీలు - ఒక్కొక్కటి రూ. 1,50,000 విలువైనవి).కుట్టు మిషన్ మరియు చిన్న తరహా వ్యాపార యూనిట్ల కోసం 21 నుండి 55 ఏళ్ల వయస్సు గలవారు, అలాగే ఈ-బైక్, ఈ-స్కూటీ మరియు మోటార్ బైక్ యూనిట్ల కోసం 21 నుండి 50 ఏళ్ల వయస్సు గలవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు; వీరు క్రైస్తవ మైనారిటీ వర్గాలకు చెందినవారై ఉండాలి మరియు వీరి వార్షిక కుటుంబ ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ. 2,00,000/- కంటే తక్కువగానూ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000/- కంటే తక్కువగానూ ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ 18 జూలై 2026.

సీసీ రోడ్డు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము

యాచారం, జూలై 8(మీడియా టుడే):8 మండల పరిధిలోనీ తాటిపర్తి గ్రామంలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్లు పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సీసీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైకని సాయిలు, నీలం సత్యనారాయణ, శ్రీశైలం, ఎండి ఇసాక్, పాండు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి

-వంద శాతం కవరేజీయే లక్ష్యంగా అన్ని శాఖలు పనిచేయాలి --తల్లి, శిశు మరణాల తగ్గింపులో నిర్లక్ష్యానికి తావులేదు

-ప్రతి ఆశా కార్యకర్త వారానికి ఒకసారి ప్రతి ఇంటిని సందర్శించాలి - -డెంగ్యూ నియంత్రణలో పారిశుద్ధ్యం, డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి.

-ప్రైవేట్ ల్యాబ్‌ల తప్పుడు నిర్ధారణలు, అధిక బిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలి. - -ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : జిల్లాలో అమలవుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను శాఖల సమన్వయంతో వంద శాతం లక్ష్యంతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వైద్య అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జాతీయ నులి పురుగుల నివారణ, డెంగ్యూ నివారణ, టిబి ముక్త్ భారత్, సంకల్ప్ కార్యక్రమాల అమలు, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణ, ఆసుపత్రులలో మౌళిక వసతులు, క్షేత్ర స్థాయి వైద్య సేవలపై వైద్య, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు జాతీయ నులి పురుగుల నివారణ, సంకల్ప్ కార్యక్రమం, టిబి ముక్త్ భారత్, డెంగ్యూ నివారణ కార్యక్రమాల అమలు, లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించాలని, ఏ కారణంతోనైనా మాత్రలు తీసుకోలేని వారికి జూలై 20న నిర్వహించే మాప్-అప్ కార్యక్రమంలో తప్పకుండా మాత్రలు అందించాలని సూచించారు.అంగన్‌వాడీ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, డిగ్రీ కళాశాలలు, వృత్తిపరమైన కళాశాలలు, సంక్షేమ శాఖలు ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాల, విద్యాసంస్థకు ఏ వైద్య బృందం వెళ్లాలనే అంశంపై ముందుగానే పకడ్బందీగా మ్యాపింగ్ చేయాలని, ప్రతి బృందానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. పిల్లలకు నిర్దేశిత మోతాదులోనే మాత్రలు అందించాలని, నులిపురుగుల ఇన్ఫెక్షన్లు, రక్తహీనత నివారణలో ఈ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. 99 శాతం కవరేజీ సాధించడం సరిపోదని, మిగిలి పోయే ఒక శాతం కూడా నష్టం కలిగించే అవకాశం ఉందని, అందువల్ల వంద శాతం కవరేజీయే అధికారుల లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సంకల్ప్ కార్యక్రమం ద్వారా 2027 నాటికి శిశు మరణాల రేటు (ఐఎంఆర్)ను తగ్గించాలని, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఐఎంఆర్ 9గా ఉందని, దానిని మరింత తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సూపర్వైజర్లు బాధ్యతాయుతంగా పనిచేసేలా వారికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని, రోగులు, వారి కుటుంబ సభ్యులతో వైద్య సిబ్బంది ఓర్పుగా, మర్యాదగా వ్యవహరిస్తూ అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు.గర్భిణీలకు నాలుగు తప్పనిసరి ఏఎన్‌సీ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని, హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యసేవలు అందించే ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ఆదేశించారు. రక్తహీనత, బహుళ గర్భ ధారణలు శిశు మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నందున వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గిరిజన ప్రాంతాలు, మారు మూల గ్రామాల్లో మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్), శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించడం ప్రతి వైద్యాధికారికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్లక్ష్యం కారణంగా తల్లి లేదా శిశు మరణం సంభవించినట్లు తేలితే సంబంధిత వైద్య అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఆసుపత్రులకు అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పిస్తోందని, అందుకు తగిన ఫలితాలు రావాలని, నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.డీఎంహెచ్‌వో, డీసీహెచ్‌ఎస్ పరిధిలోని ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలు అవసరం ఏవైనా ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలని, వాటిని వ్యక్తిగతంగా పరిశీలించి వీలైనంత త్వరగా ఆమోదిస్తానని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిపాలనా సమావేశం నిర్వహించి పెండింగ్ అంశాలను పరిష్కరించాలని సూచించారు.టిబి ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద జిల్లా లోని హైరిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తూ, పరీక్షల వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. యాక్టివ్ టిబి కేసులను నిరంతరం ట్రాక్ చేయాలని, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. మొబైల్ ఎక్స్‌రే యూనిట్లు అన్నీ సక్రమంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.డెంగ్యూ నివారణపై ఇప్పటికే సమన్వయ సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపల్ ప్రాంతాలతో పాటు గ్రామాల్లో చివరి కాలనీల వరకు ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.వైద్యాధికారులు తాము వైద్యులే కాకుండా పరిపాలనా అధికారులమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రజలతో, రోగులతో ప్రశాంతంగా, మర్యాదగా మాట్లాడాలని, రాబోయే మూడు నుంచి నాలుగు నెలలు మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంల పనితీరును పరిశీలించాలని ఆదేశించారు.ప్రతి ఆశా కార్యకర్త వారానికి ఒకసారి తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వాస్తవ సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, నిజమైన సమస్యలను గుర్తించాలంటే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు .డయాగ్నస్టిక్ హబ్‌లలో ఎదురవుతున్న సమస్యలను నిరంతర ఫాలోఅప్ ద్వారా పరిష్కరించాలని, డయాగ్నస్టిక్ హబ్‌లలోని యంత్రాలు అన్నీ సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే అత్యంత వేగంగా పరిష్కరించాలని సూచించారు కాలానుగుణ వ్యాధుల నివారణలో పారిశుద్ధ్యమే అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే వెంటనే ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్ల దృష్టికి తీసుకెళ్లాలని, పరిష్కారం కాని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వైద్యాధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రైవేట్ ల్యాబ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనవసర పరీక్షలు, తప్పుడు నివేదికలు, ప్రజలను భయపెట్టి ఎక్కువ బిల్లులు వేయడం వంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. అలాంటి ఘటనలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై మరింత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారానే జరగాలని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించడం ద్వారా తల్లి, శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఈ అంశంపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణి మాతృ-శిశు ఆరోగ్య (ఎంసీహెచ్) కార్డు వివరాలను క్రమబద్ధంగా నిర్వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త వద్ద తమ పరిధిలోని హైరిస్క్ గర్భిణీల ఎంసీహెచ్ కార్డు వివరాలు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. మాతృ-శిశు ఆరోగ్య వివరాలను సమగ్రంగా నిర్వహించడం ద్వారా మరణాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. నవజాత శిశు మరణాలను గణనీయంగా తగ్గించే దిశగా అన్ని పీహెచ్‌సీల్లో శిశు సంరక్షణకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్, అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రవీణ, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్ రావు, డాక్టర్ ప్రదీప్ బాబు, ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు, ఆర్ఎంఓ జిజిహెచ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మోతియా, డాక్టర్ అరుణ, డెమో సుబ్రహ్మణ్యం, వైద్యాధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పండితాపురంలో ఘనంగా వైస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

పాల్గొన్న మల్లిబాబు యాదవ్ గుజ్జర్లపూడి రాంబాబు.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :- కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ 77వ జయంతి వేడుకలు కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కేకు కట్ చేసి, స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల గుండెచప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, అవి దేశంలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిన తరుణంలో రికార్డు స్థాయిలో 1500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైయస్సార్ సీఎం అయిన వెంటనే ముఖ్యంగా పేద ప్రజల కనీస అవసరాలు కూడు గుడ్డ తిండి, ఆరోగ్య సంక్షేమాన్ని, మరియు విద్య వైద్యం గుర్తించి ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇప్పించి రూపాయి కిలో బియ్యాన్ని ఇప్పించడం జరిగిందని, మేనిఫెస్టోలో రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన మాట కు కట్టుబడి ఉచిత విద్యుత్తు తో పాటు ఫీజు రియం బర్స్మెంట్ కొన్ని లక్షల మందిని డాక్టర్లను ఇంజనీర్లను చేసిన ఘనత వైయస్సార్ కే ద క్కిందని అన్నారు. అన్నదాతగా, జీవన దాతగా జలయజ్ఞం ద్వారా అనే ప్రాజెక్టులు కట్టి సాగునీరు ప్రతి ఒక్కరికి అందేటట్లుగా చేసి అన్నదాతగా పేరుగాంచినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఇల్లందు మార్కెట్

కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, కొమ్మినేని పుల్లయ్య, ఓబిసి సెల్ జిల్లా సభ్యులు చల్లా మల్లయ్య, ధరావత్ లాలు, పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, రాయల లక్ష్మయ్య దొడ్డిగర్ల సుందరం కాట్రాల వీరబాబు, పుచ్చ కాయల అప్పారావు రుద్ర హనుమంతరావు బొడ్డు లక్ష్మీ నారాయణ, భుక్య సుమన్, ఉప్పుగండ్ల భద్రరావు జక్కం పూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, సత్తి వీరబాబు సాధన కోటయ్య రేగళ్ల శ్రీరాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 8 బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే శివసేనారెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిధిలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.అంతకు ముందు ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రాజా గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పునరుద్ధరణతో పురాతన రాజ భవనానికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రూ. 2.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణ పనులకు సైతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రులకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం పూల మొక్కలు, పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల గుండెచప్పుడు వైయస్ఆర్ నిరుపేదల గుండెల్లో నిత్యం జీవిస్తున్న మహానేత

ఎడియా టుడే మధిర:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం మాటూరు పేటలో ఘనంగా నిర్వహించారు. మధిర మండలం మాటూరిపేట గ్రామంలో వైయస్సార్ 77 జయంతి వేడుక సందర్భంగా ఆయన విగ్రహానికి బుచ్చి రామయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక ఉద్యమం అని ఆయన చూపిన ప్రజా సంక్షేమ బాటలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళులని నాయకులు పేర్కొన్నారు. తన జీవితం వైద్యుడిగా ప్రజాసేవతో రాజకీయ రాస్తావనం మొదలుపెట్టిన వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారు. నిరుపేదలు ఆసుపత్రి ఖర్చులు భరించలేని తరుణంలో ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్తు, 108, 104 లాంటి సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని,కులం, మతం, ప్రాంతం చూడకుండా ప్రతి పేదవాడి కంటనీరు తూడటమే నా లక్ష్యం అని పరిపాలన సాగించారు. కార్యక్రమంలో తలపురెడ్డి కృష్ణారెడ్డి, కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దనిశెట్టి భాస్కరరావు, చిలువేరు బుచ్చిరామయ్య, తలపరెడ్డి రామకృష్ణారెడ్డి, ముదిగొండ అశోక్, నల్లపు ఆనందరావు, రెంటపల్లి దాసు, కొండ తదితరులు పాల్గొన్నారు

సీసీ రోడ్డు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము

యాచారం, జూలై 8(మీడియా టుడే):

మండల పరిధిలోనీ తాటిపర్తి గ్రామంలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్లు పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సీసీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైకని సాయిలు, నీలం సత్యనారాయణ, శ్రీశైలం, ఎండి ఇసాక్, పాండు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎల్లోనిన్ ఎఫెక్ట్ కరుణించని వరుణ దేవుడు

వాన కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు

చిరుజల్లులతోనే సాగు పనులు ప్రారంభించిన రైతులు.



చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జులై 8

ఆషాఢం వచ్చేసినా ఆశించిన వర్షాలు కురవకపోవడంతో చిన్నంబావి మండల రైతన్నల్లో ఆందోళన నెలకొంది.అక్కడక్కడా కురిసిన చిరుజల్లులతో నేలపూర్తిగాతడవకపోయినా,సీజన్ దాటిపోకూడదనే ఆందోళనతో రైతులు మొక్కజొన్నతో పాటు ఇతర పంటల విత్తనాలను పొలాల్లో చల్లుతున్నారు.అధిక ధరలకు కొనుగోలు చేసిన విత్తనాలు మొలకెత్తుతాయో లేదోనన్న భయం రైతులను వెంటాడుతోంది. "ఇప్పటికైనా వాన కురిస్తేనే మొక్కలు బతుకుతుంది.. లేదంటే పెట్టుబడంతా నీళ్లలో కలిసినట్టే" అంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు వర్షాభావం.. మరోవైపు విత్తనాల కోసం చేసిన అప్పుల భారం రైతులను కలవరపెడుతోంది. తేమలేని భూముల్లోనే విత్తనాలు చల్లుతూ, వానదేవుడు కరుణించాలని ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి వర్షాధార పంటలకు జీవం పోయాలని, అన్నదాతల కష్టాలు గట్టెక్కాలని మండల రైతులుభగవంతుడిని ప్రార్థిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి

-మధుర స్మృతుల పుస్తకాన్ని అందించిన తులసి

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 8 :

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు మధురస్మృతులు రూపకల్పన పుస్తక రూపంలో చేసి ఆర్మూర్ పట్టణ సమాజ సేవకులు జాతియ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమనీ వారి సేవలను నేటి యువతరం విద్యార్థులకు అందించాలని పుస్తకం అందరికీ ఆదర్శమని ఇది గ్రంథాలయంలో పొందుపరుస్తారని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ, శాల ప్రసాద్, గోపి, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

ప్రజలు సీజన్ వ్యాధుల పట్లా అప్రమత్తంగా ఉండాలి.

-జిల్లా వైద్యాధికారి డా. ఎ. శ్రీనివాసులు

మహబూబ్‌నగర్. జూలై08(మీడియా టుడే):-

జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు బుధవారం ఇమ్యూనైజేషన్ కార్యక్రమమును భూత్పూర్, అమిస్తాపూర్ గ్రామములోని ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా వైద్యాధికారి డా. ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చిన్నపిల్లలు వయస్సును బట్టి ఇయ్యవలసిన టీకాలను సరియైన సమయములో అందించి ప్రాణంతకమైన వ్యాధులను నివారించవచ్చని అని వారు తెలిపారు.అదేవిధంగా వర్షాకాలం ప్రారంభమైనందున నీటి నిల్వల వలన దోమలవుత్పత్తి జరిగి మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మరియు నీళ్ల వీరేచనలు పిల్లలలో ఎక్కువగా వస్తుంది, కావున పరిసరాల పరిశుభ్రత, తాగు నీటిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమములో ఏ ఎన్ ఎమ్ లు, ఆశలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సమగ్రంగా ఉండాలి

- లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలి - ఎస్ ఐ ఆర్ పారదర్శకంగా నిర్వహించాలి

- జడ్చర్ల లో అదనపు కలెక్టర్ రెవెన్యూ , ఇఆర్వో హరిప్రియ సమీక్ష.

మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూలై,08:-

ఓటర్ల జాబితా ఖచ్చితంగా, సమగ్రంగా లోపాలు లేకుండా ఉండేలా చూడటం యొక్క ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ రెవిన్యూ హరిప్రియ చెప్పారు.

75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్నికల నమోదు అధికారి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026' కార్యక్రమాలపై జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయం లోఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్చర్ల మండలం అదనపు తహసీల్దార్, జడ్చర్ల మున్సిపాలిటీ కమిషనర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిని వివరంగా సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగానే సవరణ కార్యక్రమాల న్నింటినీ నిర్వహించాలని మరియు నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె సహాయ ఎన్నికల నమోదు అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్ కోసం ఓటర్లు తమ వివరాలతో నింపిన ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించేలా వారిని ప్రోత్సహించడం ద్వారా, సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. అలాగే, అవసరమైన చోట క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మరియు సూచనలను సమర్పించాలని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)-2026' ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరిగేలా తమ పూర్తి సహకారాన్ని అందించాలని వారిని కోరారు.

పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ర్యాలంపాడులో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 08)

పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్లు నిలుస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరూర్ మండలం ర్యాలంపాడు పునరావాస గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామానికి చేరుకున్న మంత్రులకు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మేల తాళాలతో, బాణసంచా కాలుస్తూ ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు.ఇందిరమ్మ ఇండ్ల శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి పలువురు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. గ్రామంలో మొత్తం 26 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోగా ప్రజాప్రతినిధులు గ్రామానికి చెందిన సరోజ, గోవిందమ్మ, విశాలాక్షి, జయమ్మ ఇండ్లను ప్రారంభించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారులకు కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ప్రసంగిస్తూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పాలమూరు బిడ్డే మన ముఖ్యమంత్రి కావడం గర్వకారణమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా కొత్త కార్యక్రమాలను కూడా అమలు చేసి ప్రజలకు చేరువ కావడం జరిగిందన్నారు. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, రెండో విడతలోను అర్హులైన వారందరికీ ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల సాయం అందజేస్తుందన్నారు. మూడు,నాలుగు విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇటీవల కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి వారి ఖాతాల్లో వారం రోజుల్లోనే డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. గద్వాల నియోజకవర్గంలో వివిధ మండలాల్లో తహసిల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణాలకు ఈ వేదికపై నుంచి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజలు దేవుళ్ళతో సమానమని, వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దన్నారు. ముంపు గ్రామాల ప్రజల సహకారంతోనే ప్రాజెక్టులను నిర్మించుకొని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మించుకునేందుకు సహకారం అందిస్తున్నామన్నారు. గుడిసెలు, పెంకుటిల్లు ఉన్న వారికి కూడా పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేయనున్నట్లు చెప్పారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణంతో 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామంటే ఆ ఘనత నిర్వాసితులైన ఈ గ్రామస్తులదేనని ప్రశంసించారు. ఆలూరు, గుడ్డెం దొడ్డి, చిన్నోనిపల్లి వంటి ముంపు గ్రామాల బాధితుల కష్టాలు తీర్చేందుకు పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. అందులో భాగంగానే ర్యాలంపాడు పునరావాస గ్రామంలో 236 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. పునరావాస గ్రామాల్లో నివసించే ప్రజలందరికీ ప్రభుత్వం అండగా నిలబడి, అవసరమైన సహకారం అందిస్తుం దన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఇటీవల మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేసి ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలను మంజూరు చేసిందన్నారు.రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ పేదవాళ్ల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం గర్వకారణం అన్నారు. ర్యాలంపాడుతో పాటు జిల్లాలోని ఇతర పునరావాస గ్రామాల్లోని ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుం దన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం, తదితర కార్యక్రమాలతో ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి గ్రామ సమస్యలపై ప్రసంగించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే 62 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5.74 కోట్ల విలువైన ఇందిర మహిళా శక్తి బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, గద్వాల మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి, గ్రామ సర్పంచి వెంకటరామిరెడ్డి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి చొరవతో సింగరేణి సంస్థకి తాడిచర్ల ఫేస్ 2 కేటాయింపు

- మంథనిలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి పార్టీ శ్రేణులు

మంథని జూలై 08 (మీడియా టుడే)

మంథని నియోజకవర్గంలో సింగరేణి ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ప్రతినిధుల బృందం చొరవ తో మంథని నియోజకవర్గంలోని తాడిచెర్ల ఫేస్ 2 ను సింగరేణి సంస్థకు కేటాయించడం పట్ల మంథని బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా బుధవారం భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ , మండల కమిటీ పక్షాన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి వేలం ప్రక్రియ లేకుండా నేరుగా సింగరేణికి తాడిచర్ల-×× బొగ్గు బ్లాక్‌ను కేటాయించడం పట్ల మోదీ ప్రభుత్వానికి ఈ ప్రాంతంపై ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ఇది కేవలం బొగ్గు బ్లాక్ కేటాయింపు కాదు, మన తెలంగాణ ప్రాంత ఆర్థిక ప్రగతికి వేసిన బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారాఈ బ్లాక్ ద్వారా 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు అందుబాటులోకి రానున్నాయన్నారు. దీని ద్వారా 64,000 కోట్లకు పైగా రెవెన్యూ ఉంటుందన్నారు. వేలం ప్రక్రియ లేకపోవడం వల్ల 2,550 కోట్ల రూపాయల ఆక్షన్ ప్రీమియం ఆదా అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోగోజు శ్రీనివాస్, బూడిద తిరుపతి

నాంపల్లి రమేష్, నారమల్ల కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ ఉపఅధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్, దాసరి శ్రవణ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రేపాక శంకర్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, వొడ్నాల శ్రీనివాస్, షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

పోడు పట్టాలు ఎక్కడ వలస ఆదివాసీలకు న్యాయం ఎప్పుడు

జూలై 13న 'చలో ఐటిడిఏ'కు సిపిఎం పిలుపు

సీఎం పర్యటనలోనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం: జూలై 8

వినోద్ మీడియా టుడే ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సమస్య, వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు, సాగుదారుల హక్కుల సాధన కోసం జూలై 13న భారీ స్థాయిలో 'చలో ఐటిడిఏ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రకటించారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పోడు భూముల సమస్యను ప్రభుత్వాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెట్టాయని ఆరోపించారు. జిల్లాలో సుమారు 32 వేల మంది రైతులకు దాదాపు 1.50 లక్షల ఎకరాల పోడు భూముల పట్టాలు ఇంకా ఇవ్వాల్సి ఉందని తెలిపారు. చంద్రుగొండ ఘటన తర్వాత పోడు భూముల సర్వే నిలిచిపోయిందని, అప్పటి నుంచి కొత్త పట్టాలు ఇవ్వకపోవడంతో వేలాది కుటుంబాలు అనిశ్చితిలో ఉన్నాయని అన్నారు.వర్షాకాలం రాగానే అటవీ శాఖ అధికారులు ట్రెంచ్‌లు తవ్వుతూ పోడు సాగుదారులను అడ్డుకుంటున్నారని, భయాందోళనలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ముప్పై సంవత్సరాలుగా సాగు చేస్తున్న గిరిజనేతర పేదలకు కూడా చట్టబద్ధంగా పట్టాలు ఇవ్వాల్సి ఉన్నా అమలు కావడం లేదని అన్నారు. యాప్ ఆధారంగా యూరియా పంపిణీ చేయడం వల్ల భూమి పట్టాలు లేని కౌలు రైతులు, పోడు సాగుదారులు ఎరువులకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు. ఈనెల 9న ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి పోడు భూములు, వలస ఆదివాసీల సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని, జూలై 13న నిర్వహించే 'చలో ఐటిడిఏ' కార్యక్రమం ఉద్యమానికి శ్రీకారం మాత్రమేనని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాములపర్తిలో ఘనంగా దుర్గమ్మకు బోనాలు

-ఊరంతా బోనాలతో ఆధ్యాత్మిక వాతావరణం

మర్కుక్ ,జులై 08 మీడియా టుడే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నాబిశిల దేవతా దివ్య ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం చివరి రోజు శ్రీ కనకదుర్గమ్మకు ఊరంతా బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోతరాజుల విన్యాసాలతో బైండ్ల పంబాల వారి ఆటపాటలతో శివసత్తుల శిగాలతో ఒక్కసారిగా పాములపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం గ్రామ ప్రజలందరూ శ్రీ కనకదుర్గమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి పాండు గౌడ్,గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,గ్రామ ప్రజలు మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

వనమహోత్సవం లక్ష్యాలను చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 08)

ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ప్రారంభమైనందున మొదటి విడతలో నిర్మిస్తున్న ఇండ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో వివిధ అంశాలపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 36 శాతం మొక్కలు మాత్రమే నాటారని, జూలై 15 తర్వాతఎ ఇంటింటికి కూడా మొక్కలు పంపిణీ చేసి లక్ష్యాలకు చేరువ కావాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు సహకరించాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు,ఇంకుడు గుంతల నిర్మాణాలను కూడా వేగవంతం చేయాలని ఎంపీడీఓలకు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం మండలాలు, పురపాలికల వారీగా వివిధ అభివృద్ధి పనులు, పథకాల అమలుపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి మహిళల ఆర్థిక స్వాలంబనకు పెద్దపీట వేస్తుంది

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 8

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుదవారంజిల్లా కేంద్రంలోని మంజార్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలోఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కిందమైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మహిళలు స్వయం ఉపాధి సాధించి,ఆర్థికంగానిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనేఈకుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మైనారిటీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద నియోజకవర్గం నుంచి 275 మంది దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్స్ అందచేస్తామన్నారు. నేడు 200 మందికి పంపిణీ చేశామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా తోఫా ఇస్తున్నట్లు తెలిపారు.50 మసీదులు నిర్మాణానికి ఒక్కొక్క మసీదుకు 30 వేలు చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. మైనారిటీ గురుకులం అద్దె భవనంలో ఉండగా పాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మార్చినట్లు తెలిపారు.402 మంది మైనార్టీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.?జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ?జిల్లాలోని అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అందిస్తున్న ఈ కుట్టు మిషన్లు మహిళల నైపుణ్యానికి, స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు.లబ్ధిదారులు నైపుణ్యం పెంచుకుని తమ ఆర్థిక ఎదుగుదలకు ఒక సాధనంగా మల్చుకోవాలని పేర్కొన్నారు.అనంతరం వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల యోగక్షేమాలను, వసతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి సాయంత్రం అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.ఆహారం బాగుంటుందా,మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారాఅని విద్యార్థులనుఅడిగితెలుసుకున్నారు.అలాగే వారి చదువుల గురించి ఆరా తీస్తూ,ఎలా చదువుతున్నారని,ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా కుమార స్వామి,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో జిల్లా ప్రభుత్వాసుపత్రి

డాక్టర్లు లేరు.. మందులు లేవు.. సిరంజీలు లేవు.. రోగులకు తప్పని అవస్థలు

సీపీఎం సర్వేలో బయటపడిన దిగ్భ్రాంతికర వాస్తవాలు

భద్రాద్రి కొత్తగూడెం: జులై 8 మీడియా టుడే

జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందని, వైద్య సిబ్బంది కొరత, మందుల కొరత, మౌలిక సదుపాయాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆరోపించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఎం బృందం నిర్వహించిన సర్వేలో అనేక లోపాలు వెలుగులోకి వచ్చాయని ఆయన తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె, కిడ్నీ, న్యూరాలజీ వంటి కీలక విభాగాలకు నిపుణులైన వైద్యులు లేకపోవడంతో ఆ సేవలు దాదాపు నిలిచిపోయాయని అన్నారు. దీంతో అత్యవసర చికిత్స కోసం రోగులు ఖమ్మం, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు నెలలుగా సిరంజీల సరఫరా లేక రోగులే బయట నుంచి కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని, సర్వే నిర్వహించిన రోజే సిరంజీలు లేక రక్త పరీక్షలు చేయకుండా రోగులను వెనక్కి పంపించిన ఘటన తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.173 వైద్య పోస్టులకు కేవలం 40 మంది మాత్రమే విధుల్లోఆసుపత్రిలో మంజూరైన 173 మంది వైద్యుల పోస్టుల్లో కేవలం 40 మంది మాత్రమే పనిచేస్తున్నారని, వారిలో 15 మంది తాత్కాలిక వైద్యులేనని తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు కూడా ఖాళీగా ఉండటంతో వైద్య సేవలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. అంబులెన్స్‌లు, స్ట్రెచర్లు కూడా సరిపోవట్లేదు జిల్లా ఆసుపత్రికి కనీసం ఐదు అంబులెన్స్‌లు అవసరమైతే ప్రస్తుతం రెండు మాత్రమే పనిచేస్తున్నాయని, రోజుకు సుమారు 600 మంది రోగులు వచ్చే ఆసుపత్రిలో కేవలం మూడు స్ట్రెచర్లు మాత్రమే ఉండటం దురదృష్టకరమని అన్నారు.ల్యాబ్ సిబ్బంది లేక పరీక్షలకు అంతరాయం ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉండటంతో రక్త పరీక్షలు, సీటీ స్కాన్ వంటి సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని తెలిపారు. పరికరాలు ఉన్నా వాటిని వినియోగించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు .డ్రైనేజీ, తాగునీటి సమస్య తీవ్రంఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం సరిగా లేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు ఆసుపత్రి పరిసరాల్లోకి చేరుతుండటంతో రోగులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. చర్మ, నేత్ర వైద్య విభాగాల ఓపీని చిన్న గదుల్లో నిర్వహించడం వల్ల వైద్యులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.మెడికల్ కాలేజీకి అనుబంధంగా నిర్మిస్తున్న కొత్త ఆసుపత్రి భవనం పనులు నత్తనడకన సాగుతున్నాయని, వాటిని వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.“ముగ్గురు మంత్రులు ఉన్నా ఆసుపత్రి పరిస్థితి మారలేదు”సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ, జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లా ఆసుపత్రి అభివృద్ధిలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. జిల్లా కలెక్టర్లు సందర్శనలు చేస్తున్నా సమస్యల పరిష్కారంలో పురోగతి లేదన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని మందులు, వైద్యులు, సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కీ బాలరాజు, భూక్య రమేష్, నందిపాటి రమేష్, అన్నవరపు ఇందిరా, బాలకృష్ణ, రాములు, రఘు, నాగమణి, రేణుక, సలీం తదితరులు పాల్గొన్నారు.

“సర్” కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలో

బిజెపి జిల్లా “సర్” కన్వీనర్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

మీడియా టుడే వలిగొండ జులై : 08

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో కొనసాగుతున్నటువంటి “సర్”ప్రక్రియను పరిశీలించిన బిజెపి జిల్లా” సర్ “ కన్వీనర్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ మండలంలోని సంగెం గ్రామంలో నిర్వహిస్తున్న”” సర్ “” ఓటర్ల సవరణ ప్రక్రియను బూతుల వారిగా 221, 222, 223, 224 బూతులలో బిఎల్ఓ లతో , పార్టీ నుండి ఏర్పాటుచేసిన బిఎల్ఎ 2 తో కలిసి” సర్ “ జిల్లా కన్వీనర్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించడం జరిగింది. వారు ఓటర్లతో, బి ఎల్ ఓ లతో మాట్లాడుతూ ఈ ఓటర్ల సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని, అలాగే ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిబద్ధతతో పూర్తి చేయాలని వారు, వారికి తెలియ జేశారు. ఇలాగే మండలంలో అన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఇందులో బూతుల వారిగా భారతీయ జనతా పార్టీ నియమించినటువంటి బి ఎల్ ఓ – 2 లు విరివిగా పాల్గొని బిఎల్ఓ లకు సహకరించాలని తెలియజేశారు. ఈ గ్రామంలో “సర్ “ ప్రక్రియ కు చాలా మంచి స్పందన ఉందని వారు బిఎల్ఓ లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, “సర్” అసెంబ్లీ కో కన్వీనర్ ఏలే చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , బి ఎల్ ఎ – 1 చందా మహేందర్ గుప్తా, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి , బిజెపి జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ యాదవ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి, బిజెపి మండల నాయకులు రాధా రపు మల్లేశం, గంగాపురం లాలయ్య , గంగాపురం శ్రీనివాస్, మండలోజు రాజేశ్వరచారిమహేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో రైతుకు సుస్థిర ఆదాయం

చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 8

చిన్నంబావి మండలం, చిన్నమారుర్ గ్రామంలో రైతు జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగానిర్వహించబడింది. ఈకార్యక్రమానికి మండల ఉద్యాన అధికారి కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆయిల్ పామ్ మొక్కను నాటి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహిస్తూ, రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించే ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తునప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సాగునీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా తక్కువ శ్రమతో దీర్ఘకాలిక ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.ఆయిల్ పామ్ పంట నాటిన మూడు సంవత్సరాల నుంచి దిగుబడులు ప్రారంభమవుతాయని, అనంతరం ప్రతి నెలలో రెండు సార్లు గెలల కోతకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకసారి ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ తోటలు సుమారు 25--30 సంవత్సరాల పాటు నిరంతరంగా దిగుబడులు అందిస్తూ రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందని పేర్కొన్నారు.ప్రీ యూనిక్ కంపెనీ రైతులు ఉత్పత్తి చేసిన ఆయిల్ పామ్ గెలలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేస్తుందని, అందువల్ల రైతులు మార్కెటింగ్ సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.సరైన యాజమాన్య పద్ధతులు, సమతుల్య ఎరువుల వినియోగం, సకాలంలో నీటి యాజమాన్యం పాటించినట్లయితే ఒక ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ.1.50 లక్షల నుంచి రూ.2.00 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. ఉద్యాన శాఖ అధికారులు మరియు ప్రీ యూనిక్ కంపెనీ సిబ్బంది రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సూచనలు, సలహాలు అందిస్తూ పంట నిర్వహణలో సహకరిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు నాణ్యమైన మొక్కల సరఫరాతో పాటు డ్రిప్ సేద్య పరికరాలపై 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ మరియు అంతర పంటల నిర్వహణ కోసం ఎకరాకు రూ.4,200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ప్రోత్సాహక నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా రైతు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో మొక్కజొన్న, వరి వంటి సంప్రదాయ పంటల సాగులో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న విజయవంతమైన రైతుల తోటలను పరిశీలించిన అనంతరం ఈ పంటపై నమ్మకం ఏర్పడిందని తెలిపారు. అందుకే తాను 10 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గుర్తించిన ప్రీ యూనిక్ కంపెనీ ద్వారా గెలల కొనుగోలు సదుపాయం ఉండటంతో మార్కెటింగ్ సమస్యలు ఉండవని, సాగునీటి వసతి ఉన్న రైతులందరూ ఆయిల్ పామ్ సాగు వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి శ్రీమతి శిరీష, ప్రీ యూనిక్ కంపెనీ క్లస్టర్ అధికారి మహేష్, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జీతాల పెంపుకై అర్ధనగ్నంగా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల వినూత్న నిరసన

-ఎంపీ,ఎమ్మెల్యేల జీతాల పెంపుకు భారీ బడ్జెట్,కార్మికుల జీతాలకు మాత్రం ఉండదా

-తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్.

మహబూబ్‌నగర్. జూలై 08(మీడియా టుడే):-

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తుంగలో తొక్కి గెలుపుకై అక్రమ పద్ధతులను అనుసరిస్తూ ఇబ్బడి.. ముబ్బడిగా..కోట్ల రూపాయలు ఖర్చు చేసి గెలిచిన ఎంపీ ఎమ్మెల్యేల జీతభత్యాల భారీగా పెంపుకు మాత్రం చట్టసభలలో ప్రత్యేక చర్చ అధిక బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి కానీ ప్రజా సేవారంగంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల జీతాల పెంపుకు మాత్రం బడ్జెట్ ఉండాదా అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీరాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న రెండో రోజు ఆందోళనలో భాగంగా బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఆసుపత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు వేతనాల పెంపు పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ అర్ధ నగ్నంగా వినూత్న ర్యాలీ నిర్వహించి ఆసుపత్రి ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ;- ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు వేతనాలు పెంచకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. పేదలకు ప్రభుత్వ ఆధునిక వైద్యం సంకల్పానికి ఆసుపత్రి కార్మికులు పునాది రాలుగా సేవలందిస్తున్నారని ఇలాంటి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర ఆదాయ గణాంకాలు పరిగణనలోకి తీసుకోకుండా శ్రమకు తగిన ఫలితం అందే విధంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీల విధానంతో ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా కార్మికుల శ్రమ కూడా దోపిడీకి గురవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా నెల మొదటి రోజునే వేతనాలు అందిస్తామని పకడ్బందీ ఆదేశాలు జారీచేసిన నేటికీ కార్మికులకు వేతనలు అందడం లేదని, కొన్ని ఆసుపత్రులలో నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు జీవోలు కార్మిక చట్టాలు కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ చట్టాలు దోపిడీ ఏజెన్సీ కాంట్రాక్టర్లకు చుట్టాలుగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వ చట్ట ప్రకారం వైద్యశాఖలో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ ఫోను 13600 కార్మికుల ఖాతాలో జీతం జమ కావాల్సి ఉన్న గత నాలుగు సంవత్సరాలుగా కేవలం 11వేల నుండి 11,500 మాత్రమే జీతాలు ఇస్తూ ఒక్కో కార్మికుల దగ్గర దాదాపు నాలుగు వేల నుండి 5000 రూపాయల వరకు దండుకుంటున్నారని అన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి దోపిడీ ఏజెన్సీ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాల పరిమిత ముగిసిన ఏజెన్సీలను తక్షణమే రద్దుచేసి కనీస వేతనం 26 వేలకు పెంచుతూ నూతన టెండర్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా ఆసుపత్రుల ఎదుట కార్మికులు నిరసనలు చేపడుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా రేపు హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలను వందలాది మందితో ముట్టడిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యూనియన్ బ్రాంచ్ నేతలు, కార్మికులు రంగన్న, యస్ .దేవానంద్, బి.చెన్నయ్య, భీమయ్య, శ్రీనివాసరెడ్డి, అంజలయ్య, జే.నరసింహ,జగ్గ నాయక్, నరసింహ, వెంకటయ్య, ఆంజనేయులు, యాదయ్య, నైసన్, మన్యం,నరేష్, యుగంధర్ రెడ్డి, బాలరాజ్, రామకృష్ణ, యాదగిరి, గోపాల్, రాఘవేందర్, శంకర్,సత్యమ్మ, నాగమ్మ, నాగమణి, రేణుక,లక్ష్మమ్మ, వెంకటమ్మ,మల్లమ్మ శిరీష, చంద్రకళ,పద్మ, జ్యోతి,సునీత ,అనిత,సవిత, లక్ష్మి,కవిత, జంగమ్మ,నిర్మల, మీనా, చంద్రకళ, సుధా ,మమత, అంజలమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో తెలుగు విద్యార్థులను తీర్చిదిద్దాలి: కిచ్చెన్న

అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ లో శిక్షణ ఇవ్వాలి

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో మాజీ లెక్చరర్ KLR

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 8 న్యూస్, మన తెలుగు విద్యార్థులకు సరైన శిక్షణ ఇస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారుస్విమ్మింగ్ (ఈత)లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం ఇవ్వాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో ఖూ= ఫోన్లో సంభాషించారు.ఈత కొలనులు మహేశ్వరం నియోజకవర్గంలో అనేకం ఉన్నాయని... ప్రభుత్వ బడుల విద్యార్థులను అందుకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కిచ్చెన్నగారు చెప్పారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తానని స్పోర్ట్స్ అథారిటీ తరపున సహయ, సహకరాలు ఎల్లప్పుడు ఉంటాయని లక్ష్మారెడ్డికి శివసేనారెడ్డి హామీ ఇచ్చారు. ¬జూఖాణ×చీణ×ఖా ద్వారా ఇప్పటికే లక్షలాది మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించారు. అదే స్థాయిలో క్రీడల్లోనూ రాణించేందుకు ఖూ= ట్రస్ట్ ముందుంటుందన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో అవగాహన సదస్సు

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 8 : ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు కాంటాక్ట్ నిర్వహించడం జరిగింది మరియ ప్రభుత్వ జూనియర్ బాయ్స్ కాలేజ్ పిప్రి రోడ్ లో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, మరియు సైబర్ నేరాల కార్యక్రమాలపై ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, షి టీమ్ విగ్నేష్ అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు

రాయికల్-మీడియా టుడే-జూలై 8:
రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం ఐఈఆర్పి సృజన మాట్లాడుతూ ప్రతి బుధవారం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్నామని ఈ సేవలను వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బెక్కం తిరుపతి, ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్ దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకై దరఖాస్తు.

మహబూబ్‌నగర్. జూలై08(మీడియా టుడే):-
మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న ఉపాధ్యాయ లకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దరఖాస్తును ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాధికారి విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ స్కూల్ , కస్తూర్బా, గురుకుల, మోడల్ స్కూల్లో గల ఆసక్తి గల ఉపాధ్యాయులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

మహాలింగి గ్రామంలో పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

తానూర్ జూలై 8 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:

తానూర్ మండలం మహాలింగి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నారాయణ బుధవారం పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలో పచ్చదోమ, తామర పురుగు ఉధృతి కనిపిస్తున్నట్లు గుర్తించి రైతులకు తగిన నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.పచ్చదోమ నివారణకు లీటరు నీటికి పిప్రోనిల్ 2 మి.లీ., తామర పురుగు నివారణకు డియాఫెథియూరాన్ 1.25 మి.లీ. తో పాటు వేపనూనె 1500 జూజూఎ 5 మి.లీ. కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని ఎం. నారాయణ సూచించారు. శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాలింగి గ్రామ సర్పంచ్ కృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మీడియా టుడే వలిగొండ జూలై : 08
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రశీలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ వైఎస్ రాజశేజర్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్యాసేవలు అందించి ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. పేదలకు ఆయన చేసిన సేవలు చిరస్మరనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, తుమ్మల యుగేంధర్ రెడ్డి పాశం సత్తిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్, కాసుల వెంకన్న, కొండూరు భాస్కర్, జక్క జంగా రెడ్డి, చిలుగూరి సత్తి రెడ్డి, పబ్బు సురేందర్, ఎమ్మె లింగస్వామి, కొండూరు సాయి, గోద అచ్చయ్య, ఐటీపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాల్సిన బాధ్యత మీడియాదే

ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

- జర్నలిజంలో బాధ్యత, విశ్వసనీయతను కాపాడుకోవాలని పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు
జూలై 8(మీడియా టుడే):
ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను ప్రతిబింబించాల్సిన బాధ్యత ప్రధాన స్రవంతి మీడియాపై ఉందని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చట్టపరమైన నియంత్రణ లేకుండా సోషల్ మీడియా హద్దులు దాటితే సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో "సమాజంపై సోషల్ మీడియా ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సమాచార ప్రసారం వేగవంతమైనప్పటికీ బాధ్యతాయుతమైన జర్నలిజం మరింత అవసరమైందన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా చట్టపరమైన బాధ్యతలతో పనిచేస్తుంటే, సోషల్ మీడియా వేదికల్లో గేట్‌కీపింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల తప్పుడు సమాచారం, అసత్య ప్రచారం, వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించే పోస్టులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సాంకేతికతను మంచి కోసం వినియోగించాల్సిన అవసరం ఉందని, లేకపోతే అది సమాజంపై విషప్రభావం చూపే అవకాశముందని అన్నారు. ఇంటర్నెట్ ద్వారా కోట్లాది మందికి సమాచారం చేరవేయగల శక్తి ఉన్నప్పటికీ, అదే వేదిక ద్వారా ఒక్క క్షణంలో వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసే పరిస్థితులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన సమాచారం అందని సందర్భాల్లో సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ఏర్పడిందని, అయితే విశ్వసనీయత, బాధ్యత అనే విలువలను మీడియా ఎప్పటికీ కోల్పోకూడదని సూచించారు. జర్నలిస్టులు వాస్తవాలను నిర్ధారించి ప్రజలకు అందించాల్సిన బాధ్యతను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఐజేయూ జాతీయ సెక్రటరీ జనరల్ సోమసుందర్, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు బీవీ రమణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు వేణు, జిల్లా అధ్యక్షుడు జె.వి. రత్నం, జిల్లా కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి చీమకుర్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆర్. నవీన్, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి రాజేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో ఎరువుల విక్రయాలకు శ్రీకారం

'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్' యాప్ ద్వారానే ఎరువుల కొనుగోలు

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి - శామీర్‌పేట్‌లో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 8):
రైతులకు ఎరువులను పారదర్శకంగా, సకాలంలో అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్' ఆన్‌లైన్ యాప్‌ను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. జిల్లాలో పైలట్ ప్రాతిపదికన అమలు చేస్తున్న ఈ విధానాన్ని బుధవారం శామీర్‌పేట్‌లోని షేక్ చాంద్ ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, యాప్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి:
ఈ సందర్భంగా కలెక్టర్ ఆన్‌లైన్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే విధానాన్ని పరిశీలించి, ప్రతి రైతు ముందుగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకుని, అనంతరం 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్' యాప్ ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. డిజిటల్ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సులభంగా సేవలు అందుతాయని తెలిపారు.

3,598 బుకింగ్‌లు.. 753 మెట్రిక్ టన్నుల ఎరువుల పంపిణీ:
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటి వరకు ఈ యాప్ ద్వారా 3,598 ఎరువుల బుకింగ్‌లు నమోదయ్యాయని, వాటి ద్వారా రైతులకు 753 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. రైతులు కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను పొందాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ, మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

విద్యా హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం

జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

ఆర్ఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నాగేష్ సతీష్ కుమార్

ప్రభుత్వ విద్య బలోపేతంతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారానికి పలు డిమాండ్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 8):
రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించి, విద్యారంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని ఆర్ఎస్‌యూ (రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నాగేష్ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గరుగుల రాజుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ విద్య బలోపేతమే లక్ష్యం:
రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని నాగేష్ సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓలు, లెక్చరర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని, ఇంటర్ కళాశాలలకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించాలని అన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:
ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి జి.ఓ. నంబర్లు 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి విద్యాసంస్థలో కంప్యూటర్ ల్యాబ్‌లు, తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్, మరుగుదొడ్లు, వంట షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులకు ఉచిత రవాణా, ఉచిత బస్‌పాస్‌లు అందించడంతో పాటు విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన విద్యారంగ హామీలైన రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీని అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫాంలు, నోట్‌బుక్‌ల బలవంతపు విక్రయాలను నిలిపివేయాలని, ఎన్ఈపీ--2020ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆర్ఎస్‌యూ జిల్లా కార్యదర్శి నరేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి చాకలి రాజు, టిపివైఎఫ్ రాష్ట్ర నాయకుడు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి జీపీ-ఎస్ఏపీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా జులై08(మీడియా టుడే)
గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నేడు జూలై 9వ తేదీ గురువారం ఉదయం 10.00 గంటలకు ములుగు లీలా గార్డెన్స్‌లో జిల్లా స్థాయిలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క గారు హాజారుకానున్నారని పేర్కొ న్నారు. ఈ శిక్షణ కార్యక్ర ¯మానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పం చులు, పంచాయతీ కార్యద ర్శులు తప్పనిసరిగా హాజరుక ¯వాలని సూచిం చారు. గ్రామ పంచా యతీల పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం, గ్రామీణ పాలనలో నాణ్యతను పెంపొందించడం, ప్రజలకు మెరుగైన సేవలందించడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో గ్రామ పంచాయతీల పాత్రను మరింత బలోపేతం చేయడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, అమలు విధానాలు, పరిపాలనా అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ప్రతి సర్పంచి, పంచాయతీ కార్యదర్శి శిక్షణ కార్యక్రమానికి 100 శాతం హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకొని వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత సమయానికి శిక్షణా వేదికకు చేరుకుని కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, శిక్షణలో అందించే మార్గదర్శకాలను గ్రామాల సమగ్ర అభివృద్ధికి వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఆర్టీసీ వైద్యశాలలో బాధ్యతలు స్వీకరించిన ఎస్ఎంఓ డాక్టర్ గిరిసింహారావు

-పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతలు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి
ఆర్టీసీ ఖమ్మం ప్రాంతీయ వైద్యశాలలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా డా. గిరి సింహారావు బాధ్యతల స్వీకరించారు.బుధవారం సాయంత్రం వైద్యశాలలో ఆయనకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల ఆధ్వర్యంలో స్వాగతం పలికిన పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ జోనల్ వైద్యశాల నుండి బదిలీపై వచ్చిన సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. గిరి సింహారావు తిరిగి ఖమ్మం రీజియన్‌కు చేరుకుని తన విధుల్లో జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం ప్రతినిధులు,కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు.?ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఖమ్మం రీజియన్‌లో కార్మికులకు కుటుంబ సభ్యులకు వైద్య సేవలందించిన గిరిసింహారావు అందరి అభిమానధనుడిగా తిరిగి ఇక్కడికే రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్మికుల,సిబ్బంది ఆరోగ్య విషయాల్లో ఆయన ఎల్లప్పుడూ అండగా ఉంటారని,ఆయన రాకతో రీజియన్ లోని సిబ్బందికి మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్, ఉపాధ్యక్షులు వి.రమేష్,ఆర్టీసి శ్రామిక మహిళా రీజియన్ కన్వీనర్ డి సరిత,డిపో అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిల రోశయ్య సహాయ కార్యదర్శి గుర్రం రామారావు లు పాల్గొని డాక్టర్ గిరి సింహారావు కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన ధన్యవాదములు తెలిపారు.

అవగాహనతోనే సురక్షిత సమాజం

- స్టేషన్ హౌస్ ఆఫీసర్ రామలింగారెడ్డి, ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- అనాథ ఆశ్రమాల చిన్నారులకు భద్రత, సైబర్ నేరాలపై సూచనలు

ఉప్పల్, జూలై 8 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రామలింగారెడ్డి, ఎస్ఐ చిరంజీవి బుధవారం సాయంత్రం ఉప్పల్ పరిధిలోని స్వరూపా రెడ్డి నగర్ కాలనీలో ఉన్న అభి సాయి దత్త ట్రస్ట్‌తో పాటు అక్సిలినియం నవజీవన్ బాలికల గృహాన్ని సందర్శించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రోత్సహించారు. అనంతరం వ్యక్తిగత భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని చిన్నారులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, బాలికల గృహ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున రైతు భరోసా సంబరాలు

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా 9 రోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాలలో నిధులను విడుదల చేయడం జరిగింది. కావున వారి కృషిని గుర్తిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంతరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దుయ్య గౌడ్, సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి జనయికోడె నగేష్,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య,దీగోజు నరసింహచారి,నోముల వెంకట్ రెడ్డి,తండ శ్రీశైలం,భాషబోయిన పాపయ్య,ఎగిరి యాదగిరి, కట్టెకోల హనుమంతు,నాగం లక్ష్మారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,మరియు మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న సందర్భంగా చింతకింది మల్లేశంకి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన క్రాంతి నగర్ వాసులు

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఆలేరు ముద్దుబిడ్డ,పద్మశాలిలకు గర్వకారణంగా చింతకింది మల్లేశంకి డాక్టరేట్ లభించిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. ఆలేరు నేల గర్వించే మహనీయులు, సంప్రదాయ చేనేత కళను ప్రపంచానికి చాటిచెప్పి,తమ ప్రతిభతో పద్మశ్రీతో పాటు ఇప్పుడు డాక్టరేట్ గౌరవాన్ని అందుకోవడం ప్రతి తెలుగు వారికీ,ముఖ్యంగా పద్మశాలి సమాజానికి ఎనలేని గర్వకారణం. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని క్రాంతినగర్ వాసులు అందరు కలిసి చింతకింది మల్లేశంని శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటుగా మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వారు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు!అంటూ తెలిపిన క్రాంతి నగర్ వాసులు.

స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు

రాయికల్-మీడియా టుడే-జూలై 8: రాయికల్ మండలం ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, వైస్ కెప్టెన్ పదవులకు ఎన్నికలు జరిగాయని... విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే లక్ష్యంతో ఎన్నికలు నిర్వహించినట్లు, విద్యార్థులు క్రమశిక్షణతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంతరెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య,దీగోజు నరసింహచారి,నోముల వెంకట్ రెడ్డి,తండ శ్రీశైలం,భాషబోయిన పాపయ్య,ఎగిరి యాదగిరి, కట్టెకోల హనుమంతు,నాగం లక్ష్మారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,మరియు మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

జూలై 11న ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లో అరుణోదయ నాగన్న సంతాప సభ

అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: బ్రతుకంతా ప్రజల కోసం పాటలు పాడి,తన బ్రతుకునే ప్రజాపాటగా మార్చుకున్న మహా గాయకుడు అరుణోదయ నాగన్న అని అరుణోదయ యాదాద్రి జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్ అన్నారు. అరుణోదయ నాగన్న జూలై 3న అనారోగ్యంతో మరణించారు. ఆయన స్మృతిలో జూలై 11న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి-భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే సంతాప సభను విజయవంతం చేయాలని ఆలేరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ కామ్రేడ్ అరుణోదయ నాగన్న అరుణోదయ సంస్థ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా, న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులుగా పనిచేశారని, జీవితమంతా ప్రజల కోసమే పాట పాడిన గొప్ప ప్రజా కళాకారుడు నాగన్న అని, కళను వినోదం కోసం కాకుండా ప్రజల విముక్తి కోసం ఒక పోరాట ఆయుధంగా మలచిన అరుదైన సాంస్కృతిక యోధుడని, ప్రజల పక్షాన నిలబడిన ఆయన ఎన్నో దశాబ్దాల పాటు రైతులు, కూలీలు, విద్యార్థులు, యువత, ఆదివాసీలు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తన గళం ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లారనీ, అధికారాలు, పదవులు, డబ్బు ఆశలకు ఎప్పుడూ లొంగకుండా తన చివరి శ్వాస వరకు ప్రజల పక్షానే నిలబడ్డారనీ, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నందుకు ఆయనపై అనేక తప్పుడు కేసులు బనాయించారని, ఎన్నో నిర్బంధాలు, అరెస్టులు, పోలీసుల వేధింపులను ఎదుర్కొన్నప్పటికీ ఏనాడూ తన ఆశయాలను విడిచిపెట్టలేదని, ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజా సంస్కృతిని, ప్రజా ఉద్యమాలను వీడకుండా తన గళాన్ని అణగారిన ప్రజల కోసం అంకితం చేశారనీ, కామ్రేడ్ నాగన్న మరణం ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్న ఆయన, నాగన్న చూపిన ఆశయ మార్గంలో ముందుకు సాగుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సాంస్కృతిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని, నాగన్న స్మృతిలో జులై 11న ఆలేరులోని ఫ్రెండ్స్ క్లబ్ లో సంతపసభను నిర్వహిస్తున్నామని, ఈ సభలు ప్రజలు, కళాకారులు, నాగన్న అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.ఉదయ్, సిద్దేశ్వర్, నాయకులు బేజాడి కుమార్, సుంచు రాములు, తదితరులు పాల్గొన్నారు.

మొటకొండూర్ మండల కేంద్రంలో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి

మీడియా టుడే, జూలై/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం బుధవారం రోజు మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మోటకొండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ రైతుల కోసం జలయజ్ఞం రైతు రుణమాఫీ రెండు రూపాయలకు కిలో బియ్యం ఆరోగ్యశ్రీ పథకం 108 సేవలను ఫీజు రియంబర్స్మెంట్ ఉచిత కరెంటు వంటి పథకాలతో ప్రజల మన్ననలను పొందిన మహనీయ నేతకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నెమ్మనీ సుబ్రహ్మణ్యం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరని రఘునాథరాజు,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్,సికిందర్ నగర్ సర్పంచ్ పసల ప్రదీప్,ఉపసర్పంచ్ వంగాల లిఖిత మహేందర్ గౌడ్,మాజీ ఎంపీపీ వీశం వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్,మేడికుంట పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల బుచ్చిరెడ్డి,సాకంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి సత్తి రెడ్డి, వర్టూరు గ్రామ శాఖ అధ్యక్షులు గువ్వ పరుశురాములు,మండల నాయకులు గట్టి కొప్పుల మచ్చందర్,బాల్ద సిద్ధులు, భూమండ్ల ఇస్తారీ,మోటి మల్లేష్, కొల్లూరి బుచ్చాలు,బోట్ల నాగులు,మోటే అంజయ్య, అద్దమడుగు నాగరాజు,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బోట్ల కవిత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి,తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది రోజుల్లో 90వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: తొమ్మిది రోజుల్లో 9000 వేల కోట్లు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసిన రైతుల పక్షపాతి, రైతు భాంధవ్యుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుకి,ఆలేరు అభివృద్ధి ప్రధాత, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి హాజరై సీఎం,మంత్రి,ఎమ్మెల్యేల చిత్రపటాలకు బుధవారం రోజు పాలాభిషేకం చెయ్యడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ ను జయప్రదం చెయ్యండి

ఏఐఎస్ఎఫ్

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు : సూరారం కళ్యాణ్

ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ : బాలగోని మత్స్యగిరి

మీడియా టుడే వలిగొండ జూలై : 08 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో బుధవారం రోజు జరిగిన సమావేశంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం కళ్యాణ్ , మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి సంయుక్తంగా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బంద్ జయప్రదం చేయాలని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన్యపాధ్యాయులు ప్రొఫెసర్స్ ప్రైవేట్-కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యాలు సహకారించాలని అని అన్నారు. పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్మెంట్ విడుదల చేయాలి. గురుకులాల్లకు సొంత భవనాలు నిర్మించాలి, ఎంఈవో, డిఈఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల విద్యను కాపాడాలి,ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ హాస్టల్లో దుస్తుల పంపిణీ కాస్మోటిస్ అందించాలి, ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల లో ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలి. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పు విడుదల చేయాలి. 10న జరగబోయే వామపక్ష విద్యార్థి సంఘాల బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సింగారపు సందీప్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు నరసింహ చారి, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయం: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,నిస్వార్థ ప్రజాసేవకుడు కొమ్మిడి నర్సింహారెడ్డి(83)మృతి పట్ల భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపానని వ్యక్తపరిచారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

బహదూర్ పేట కాలనీలో నూతన బోరుమోటారు బిగించి కుళాయిలకు నీటి సరాఫరా అందించిన మున్సిపల్ చైర్పర్సన్

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 6వ వార్డ్ బహదూర్ పేటలోని కుళాయిలకు (నల్లాలకు)వచ్చే వాటర్ మోటార్ చెడిపోవడం జరిగిందనే విషయాన్ని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ మరియు వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులుల దృష్టికి తీసుకెళ్లగా వాళ్ళు వెంటనే స్పందించి సుమారు 2లక్షల రూపాయల వ్యయంతో నూతన 5హెచ్పీ మోటార్ తెప్పించి పెట్టించడం జరిగింది. బుధవారం రోజు నూతన పంపు మోటార్ ని మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్,వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు మరియు ఆలేరు పట్టణ కౌన్సిలర్లు జెట్ట నీరజ సిద్దులు,మల్లెల సరిత శ్రీకాంత్,వారణాసి మరియమ్మ మార్క్,పస్తం ఆంజనేయులు, పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏంఏ ఏజాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు కూళ్ల సిద్దులు,కర్రె యాదగిరి, ఖమ్మంపల్లి శ్రీరాములు,వట్టిపల్లి లక్ష్మణ్,మొటే అరవింద్,యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు ఊత పవన్,గజరాజు ప్రకాష్, పాము శివ,సుధగాని ఎల్లేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి9:00 దాటిన తర్వాత ఉప్పల్ నల్ల చెరువు నుండి భువనగిరి మోత్కూర్ వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది

ప్రయాణికుల,ప్రజల సహనాన్ని పరీక్షిస్తుందా

ఈ టిజిఎస్ఆర్టీసీ అంటున్న ప్రయాణికులు

మీడియా టుడే,జూలై 08/ఆలేరు ఆర్సీ: టిజిఎస్ఆర్టీసి హైదరాబాద్ నుండి భువనగిరి ఆలేరు, మోత్కూర్, తిర్మలగిరీ, జనగాం, వరంగల్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు డీలక్స్,లగ్జరీ, కొన్ని ఎక్స్ప్రెస్ బస్సులు 163వ నెంబర్ జాతీయ రహదారిపై నుంచే వెళుతున్నారని బోనగిరి బస్టాండ్ లోకి ఆలేరు బస్టాండ్ లోకి మరియు జనగాం బస్టాండ్ లోకి రాకుండానే,ఆపకుండా నాన్ స్టాప్ గా హైవే మీదుగానే మధ్యలో ఉన్న ఈబస్టాండ్లలోకి రాకుండానే వెళ్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో భాగంగా ఉప్పల్ నల్లచెరువు బస్టాండ్ ప్రాంగణంలో నిల్చుని ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంగళవారం రోజు రాత్రి 9:00 గంటలు దాటినా తర్వాత భువనగిరి, మోత్కూర్, ఆలేరు, జనగాం, వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు వారివారి ప్రాంతాలకు చేరుకోవడానికి చాలాచాలా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రాత్రి వేళ 9:00 దాటిన తరువాత ఇలాంటివి పరిస్థితులు కన్పిస్తున్నాయి అనేది ప్రయాణికులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయాలని కోరుతున్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల ప్రభుత్వంలో ప్రజల శ్రేయస్సును కాంక్షించాలి కానీ ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని కోరుతున్నారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విద్యవ్యవస్థ బలోపేతానికి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై8:
విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వారిగా వసతి గృహాలలో సౌకర్యాలు కల్పన, మరమ్మతులు తదితర వివరాలుఅడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూవసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు ప్రతి విషయంలో మనం బాధ్యత వహించాలని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కాంట్రాక్టు పనులు తీసుకుని,గడువులోగా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గుత్తేదారులకు కాంట్రాక్టర్లకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని,స్పందించని వారిని నిబంధనల ప్రకారం బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. వసతిగృహాల్లోఏ ట్టిపరిస్థితుల్లోనూ విద్యార్థుల సీట్లు ఖాళీగా ఉండకూడదని,అర్హులైన విద్యార్థులకు ఆయా సీట్లను కేటాయించి వంద శాతం భర్తీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే అన్ని హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల వివరాలపై సమగ్ర నివేదికలు, ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఉండాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. అన్ని వసతి గృహాలు తనిఖీ చేయాలని సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని స్పష్టం చేశారు.?సదుపాయాల్లో రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. విద్యారుల సౌకర్యాలు కల్పనలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం,నాణ్యమైన విద్యాబోధన,మెరుగైన భోజన సదుపాయాల కల్పనలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌పై ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు.మెనూ అమలు చేయాలని సూచించారు.?ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు,జిల్లా కో ఆర్డినేటర్లు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్‌మాస్టర్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసిన ప్రముఖ నాయకులు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 8:
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ , చందానగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుప్రజా ప్రవీణ్ తో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు, కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, పి. శ్రీకాంత్, సుబ్బారాజు, ఎర్రబెల్లి సతీష్ రావు, గోపురాజు శ్రీనివాస్ రావు, అల్లావుద్దీన్ పటేల్, రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి నైపుణ్యాల బాట

కుట్టు మిషన్ శిక్షణకు ఘన ప్రారంభం

జగదేవపూర్, జూలై 8 (మీడియా టుడే)
జగదేవపూర్ మండలంలోని బి.జి. వెంకటాపూర్ గ్రామంలో డీఆర్డీఏ, =ాజు× యూనియన్ బ్యాంక్ మరియు మారి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య, గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జయదేవ్ ఆర్య మాట్లాడుతూ మహిళలు శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు.కార్యక్రమంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ గేము నాయక్, కోఆర్డినేటర్ మొహమ్మద్ నజీమ్ అలీ, ఏపీఎం నర్సయ్య, ఈసీ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు బొద్దు నాయక్, ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు, జీపీవో, మారి సంస్థ ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

డిపిఆర్ఓ సంపత్ కుమార్ సేవలు అభినందనీయమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై08(మీడియా టుడే):
సమాచార పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) సంపత్ కుమార్ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆసిఫాబాద్ జిల్లా నుండి డిపిఆర్ఓ సంపత్ కుమార్ ఎంపికై హాజరైన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో డిపిఆర్ఓ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ మారుమూల వెనుకబడిన జిల్లా నుండి కేంద్ర ఎన్నికల సంఘం సదస్సుకు సంపత్ కుమార్ హాజరు కావడం జిల్లాకే ఎంతో గర్వకారణమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిపిఆర్ఓ నిరంతరం శ్రమిస్తున్నారని, అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చొరవ చూపుతున్నారని ప్రశంసించారు. ప్రభుత్వానికి, పాలకులకు జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు వేగంగా చేరవేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. వేణుగోపాల్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి దేవునూరి రమేష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు నగరారే తారు, సురేష్ చారి, రాధాకృష్ణ చారి, రాజు, జానకిరామ్, నితీష్, మోహన్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల ఎన్యూమరేషన్ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలి

ప్రజల్లో అవగాహన కల్పించాలి. సిపిఎం

నిడమనూరు మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్
తెలంగాణలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ('ఎస్ ఐ.ఆర్') ప్రక్రియను మరో నెల రోజులపాటు పొడిగించాలని జిల్లా అధికారులను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర వ్యాపితంగా ఎన్యూమరేషన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొని వున్నది. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో గ్రామాలలో ప్రజలకు చేరలేదు అని బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి సమాచారం అంది తిరిగి సొంత గ్రామాలకు చేరుకొని ఎన్యూమ రేషన్ ఫారం లు తీసుకోవడం లో కొంచెం జాప్యం జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గడువును ఆగస్టు 30 వరకు పెంచాలని వారు కోరారు.30 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫారాలు చేరలేదని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. దీంతో ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం కష్టంగా మారింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో సరైన అవగాహన లేదు.ఫారాలు నింపే విషయంలో ప్రజలు అనేక అనుమానాలకు,అపోహలకు లోనవుతున్నారని,ఓటర్ల అనుమానాలను నివృత్తి చేసే విషయంలో కొంత అవగాహన లోపం కనిపిస్తుందనే ఫిర్యాదులు వస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో ప్రజలు వివరాలు నమోదు చేసి బీఎల్‌వోలకు అందజేయడానికి మరింత సమయం అవసరం.ఈ నేపథ్యంలో ప్రజలంతా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ వెంటనే గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి అపోహలను తొలగించి, సర్ ప్రక్రియను సరళతరం చేయాలి. ఈ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఎన్యూమరేషన్ గడువును మరో నెల రోజుల పాటు, అంటే ఆగస్టు 30 వరకు పొడిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, ఖమ్మం పాటి కోటేష్, పులిజాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు

పెద కుటుంబం ఆడబిడ్డ వివాహానికి టేకు మంచాలు అందించిన: బెంద్రం తిరుపతి

ఇల్లంతకుంట మండల రిపోర్టర్: మీడియా టుడే , జూలై 08
: గాలిపెల్లి గ్రామంలో పెద కుటుంబం ఆడబిడ్డ వివాహానికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్డి. ఇల్లంతకుంట మండల గాలిపెల్లి గ్రామానికి చెందిన పిల్లి.నర్సయ్య – లక్ష్మీ కూతురు రమ్య – అజయ్ ల వివాహానికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బీ టీ అర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీ టీ అర్ మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా ఆడబిడ్డల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారము అంది చాలని ఆన్నారు. ఈ సహాయ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు గడ్డం.కనుకరెడ్డి అయ్యన్నగారి. తార దేవి , న్యాత.పోచయ్య, గజ్జల.శ్రీనివాస్ బుర్ర.శ్రీనివాస్ , బోలుమాల. ముత్యం , సుదగోని.శ్రీకాంత్, మంత్రి.అరుణ్ , సుదగోని.వినోద్ దూది . శ్రీనివాస్ , నీరటి.శ్రీనివాస్ సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

అంతిమ శ్వాస వరకు ప్రజా పక్షాన నిలిచిన నాయకుడికి అశ్రు నయనాలతో వీడ్కోలు పలికిన గొంగిడి సునీత-మహేందర్ రెడ్డి దంపతులు

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహా రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత,మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.బుధవారం రోజు బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నరసింహా రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.తదనంతరం జరిగిన అంతిమ యాత్రలో గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని, నరసింహారెడ్డి పాడే మోశారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల క్రతువులో ఆయన అంతిమ శ్వాస వరకు ప్రజా పక్షాన నిలిచిన నాయకుడికి అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు.

రైతు భరోసా ఏకకాలంలో 9వేల కోట్లు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో రైతుని రాజును చేసే విధంగా రైతే రాజుగా భావించి రైతు భరోసా పథకంలో 9000 కోట్లను ఏకకాలంలో రైతుల ఖాతాలో వేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు మండల కేంద్రంలో జిల్లా నాయకులు మరియు మండల నాయకులు అన్ని గ్రామాల సర్పంచులు మరియు గ్రామ శాఖల అధ్యక్షులు మహిళా సంఘం నాయకురాలు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ఐ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయం

మీడియా టుడే, జూలై08/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి (83)మృతి పట్ల భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, వ్యక్తపరుస్తూ సంతాపం తెలియజేసారు.బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి బి మాజీ చైర్మన్ గొంగిడి మాహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామంజనేయులు గౌడ్,శిరిష్ రెడ్డి,పిఎసీఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్,వాసు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన రసమయి

ఇల్లంతకుంట మండల రిపోర్టర్: మీడియా టుడే, జూలై 08
: ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన పిల్లి లక్ష్మి – నర్సయ్య కూతురు రమ్య–అజయ్, ఆరేపల్లి గ్రామానికి చెందిన గణేష్ రెడ్డి ల వివాహ వేడుకలకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, ఆరేపల్లి సర్పంచ్ మోహన్ రావు, రహీంఖాన్ పేట సర్పంచ్ కముటం లావణ్య రాములు,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయడం జరిగింది.రైతులకు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషిని గుర్తిస్తూ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, పిఎసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,సర్వపల్లి సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, పిఎసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ మండల కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుకుంట్ల యాదగిరి, తండ శ్రీశైలం గౌడ్,కట్టేకోల హనుమంత్ గౌడ్, నోముల యాదగిరి, ఎద్దు వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, యాదగిరి,యూత్ కాంగ్రెస్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నివారణ టీకాలు

రాయికల్–మీడియా టుడే–జూలై 8:
రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో బుధవారం తెల్లజాతి పశువులకు లంపి స్కిన్ ముద్దశర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. 62 పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ జి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతపు రాజేష్, పశువైద్య గణాంక సహాయకులు ఎండి షకీల్, ఎండి అజమ్ ఖాన్, సిబ్బంది ప్రేమ్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103